ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

గురువారం 26, జనవరి 2023 16 పేజీలు


## ఖమ్మం సీపీగా కొల్లు సురేష్ కుమార్!



2లో...

### విష్ణు వారియర్ బదిలీ

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం సీపీగా 2016 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన కొల్లు సురేష్ కుమార్ బదిలీ అయ్యారు. 2010లో డీఎస్పీగా గ్రూప్ 1లో ఎంపికైన ఆయన గతంలో గూడూరు, మామునూరు, ఖమ్మం డీఎస్పీగా, ఖమ్మం రూరల్ ఏసీపీగా పనిచేశారు. 2017లో అడిషనల్ ఎస్పీగా పదోన్నతి పొంది ఖమ్మం అడిషనల్ ఎస్పీగా భూపాలపల్లి, ములుగు ఓఎస్డీగా, జగిత్యాల అడిషనల్ ఎస్పీగా పనిచేశారు. 2021 డిసెంబర్ నుంచి

# సీతారామ లిఫ్ట్‌కి పైసల్లేవ్?





బాధిత రైతు

- ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో న్యాయ సంకటాలు
- అర్ధాంతరంగా ఆగిన కెసిఆర్ కలల సౌధం
- పరిహారం కోసం పరితపిస్తున్న పేద రైతులు
- చేష్టలుడిగి చూస్తున్న ఇంజనీర్లు

2 లో..

అశ్వారావుపేట/సత్తుపల్లి

సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్.., ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కలల సౌధమనే విషయాన్ని మళ్ళీ చెప్పక్కర్లేదు. దీన్ని పూర్తిచేసి ఉభయ ఖమ్మం జిల్లాల్లోని 5లక్షల ఎకరాలకు పైగా పంట పొలాలకు జలనిధులను సమకూర్చాలని ఆయన పడుతున్న తపన కూడా తెలియంది కాదు. పనుల ప్రారంభ దశలో కరోనా విపత్తులోనూ యంత్రాంగం అలుపెరగక పరుగులు పెట్టింది. భారీ కాలువల తవ్వకాలు శరవేగంగా కొనసాగాయి. పంప్‌హౌస్‌ల నిర్మాణాలు.., ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారిణి స్మితాసబర్వాల్ అత్యవసర పర్యవేక్షణలు, సైట్‌లో ఆవిడ మ్యాప్‌ల పరిశీలనలు, ఈ సందర్భంగా యంత్రాంగపు హడావిడుల వంటి సన్నివేశాలు..,ఇంకా ప్రజల మస్తిష్కాలనుంచి కనుమరుగవ్వలేదు. ఇదంతా చూస్తున్నప్పుడు..,ఈ సీతారామా లిఫ్ట్ పథకమనేది.," మరో రుద్రంకోట ఇందిరాసాగరో-దుమ్ముగూడెం రాజీవ్ సాగరో " కాదనే ధీమాతోనే అందరం ఉన్నాం. కానీ ప్రస్తుత ఈ మెగా ప్రాజెక్ట్ నడక-నడత చూస్తుంటే.,ప్రాజెక్ట్ పూర్తవ్వడం సంగతి దేవుడెరుగును..,ప్రాథమిక దశలోనే "సంధివ్యాధి" తగిలిందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. భూసేకరణ అంశంలోనే ప్రభుత్వం తడబడుతున్నది..,తప్పటడుగులేస్తున్నదనే విమర్శలు ప్రజలనుంచే వినిపిస్తున్నాయి. వారంటున్నారని కాదు గానీ, పరిస్థితులు కూడా అదేవిధంగా ఉండటం ఇక్కడ చర్చనీయాంశం.



### భావితరాలకు గుర్తుండే విధంగా

## భక్తరామదాసు జయంతి ఉత్సవాలు

**-భక్తరామదాసు వల్లనే నేలకొండపల్లికి ఎనలేని కీర్తి, ప్రతిష్టలు**

**-పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి**

నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్తః

భావితరాలకు గుర్తుండే విధంగా భక్తరామదాసు జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి వెల్లడించారు. భక్తరామదాసు జన్మించడం వలనే నేలకొండపల్లికి ఎనలేని కీర్తి, ప్రతిష్టలు కలిగాయని ఆయన చెప్పారు. భక్తరామదాసు నేలకొండపల్లిలో జన్మించడం ఇక్కడి ప్రజల అదృష్టమని ఆయన చెప్పారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత, ప్రముఖ

2లో...



## వార్త విలేకరి మృతి

ఖమ్మం, ప్రభాతవార్త : సీనియర్ పాత్రికేయులు, వార్త దినపత్రిక ఖమ్మం క్రైం రిపోర్టర్ సయ్యద్ ఫయాజుద్దిన్ అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. గత కొంతకాలంగా బ్రైన్ ట్యూమర్‌తో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారు. ఫయాజుద్దిన్ మృతిపట్ల పలువురు రాజకీయ నాయకులు, పాత్రికేయులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఫయాజుద్దిన్ అంత్యక్రియలు గురువారం ఉదయం ఖమ్మంలో జరుగనున్నాయి.




16లో..

## పార్కులకు నిలయం ఖమ్మం

**ఒకప్పుడు మురికి కూపం.. నేడు ఆహ్లాదాన్ని పంచే పార్కులు**

**11కిలో మీటర్ల మేర విస్తరించిన గోళ్ళపాడు ఛానల్‌పై 10 పార్కులు**

# సీతారామ లిఫ్ట్‌కి పైసల్లేవ్ ?

(మొదటి పేజీ తరువాయి..)

**అసంపూర్ణ భూసేకరణ :**

ఈ ప్రాజెక్ట్ అవసరాలకోసం ప్రభుత్వం భూసేకరణ చేసింది. ఐతే ఈ విషయంలో ఇరిగేషన్ వారికి ఆదిలోనే విఘ్నాలు ఎదురయ్యాయి. గ్రామాల్లో పేద రైతులనుంచి 2013 జాతీయ భూసేకరణ ప్రక్రియ ద్వారా ల్యాండ్ ఎక్వయిర్ చేశారు. కానీ అనేకమందికి పరిహారం చెల్లించలేదు. దీంతో కాలువల తవ్వకాలను బాధితులు అడ్డుకోవడం, న్యాయస్థానాల్లో కేసులు వేయడం వంటి పర్యవసానాలతో, చాలా చోట్ల పనులు నిలిచిపోయాయి. ఇందుకు కొన్ని ఉదాహరణలను చర్చిద్దాం.

**తిరుమలకుంట గిరిజనుల బాధలు వర్ణనాతీతం :**

తిరుమలకుంట గ్రామంలోని సర్వే నెంబర్: 512/2 లో తెల్లం.లక్ష్మయ్య అనే గిరిజనుడినుంచి 1.10 ఎకరాలను ఆర్‌సి నెంబర్:ఎ/5/423/2019 తేది: 17.08.2019 ద్వారా ఎక్వయిర్ చేసి ,ఈ విస్తీర్ణాన్ని రెవెన్యూ రికార్డులనుంచి తొలగించారు కూడా. కానీ ఈరోజు దాకా ఆ పేదకుటుంబానికి నష్టపరిహారం చెల్లించలేదు. రిట్‌పిటిషన్ నెంబర్లు : 12750/2021–26746/2022 ల ద్వారా తెలంగాణా హైకోర్టులో లక్ష్మయ్య తన ఆవేదన విన్నవించుకోగా..,ఎస్‌డిసి (ఎల్‌ఎ) పాల్వంచ వారు న్యాయస్థానానికి సమాధానం చెప్పారు. పేఅండ్ అక్కౌంట్స్ టోకెన్ నెంబర్: 2250453990 తేది: 21.03.2022 ద్వారా మొత్తం ఇంకా తిరుమలకుంట పరిసరాల్లోని భూసేకరణకోసం రూ.95లక్షల55వేల420 ల బకాయిల చెల్లింపుల కోసం నగదు సిద్ధంగా ఉన్నదని, లక్ష్మయ్య పేమెంట్ కూడా ఇందులోనే కలిసి ఉన్నందున అతి త్వరలో సమస్య పరిష్కారం అవుతుందని నేరుగా కోర్టుకే చెప్పారు. ఆ తరువాత బాధితుడు కొత్తగూడెం కలెక్టర్ వారిని కూడా కలిసి లిఖితపూర్వక ఆర్జీపెట్టుకున్నారు కూడా. కానీ ఈరోజుకీ పరిష్కారం కాలేదు. అలానే ఇదే గ్రామంలో బీదర కొర్రాజులకు కూడా పేమెంట్ నిలిపివేశారు. ఆసుపాక-రెడ్డిగూడెం గ్రామాల మధ్యన ఈవిధంగా గరిష్ఠంగా ఇంకా 40ఎకరాలకు పైగా భూసేకరణ పేమెంట్లు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తున్నది.

**యాతాలకుంటలో "స్టేటస్‌కో" :**

సత్తుపల్లి మండలంలోని యాతాలకుంట గ్రామంలో కూడా 30.15 ఎకరాలకు రాష్ట్ర హైకోర్టు వారు "స్టేటస్‌కో" విధించారు.మొత్తం 20 మంది బాధితులు రిట్‌పిటీషన్ నెంబర్: 22670/21 ద్వారా తమ బాధలను నివేదించారు. ఆరుగురు ప్రభుత్వ అధికారులను ప్రతివాదులుగా చేర్చి పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు పిటిషనర్ల ఆవేదనతో ఏకీభవించింది. తమ భూములను సీతారామలిఫ్ట్ ఇరిగేషన్ అవసరాలకోసం సేకరించే దశలో తమకు ఉన్న అనేక అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలని, సంబంధిత ప్రభుత్వ అధికారులకు 16.08.2021 తేదీన నివేదిక ఇచ్చినా పట్టించుకోలేదని వారా రిట్‌లో పేర్కొనగా, ఈ అభ్యంతరాలను విధిగా పరిగణలోకి తీసుకుని వారికి న్యాయం చేయాలని గౌరవ హైకోర్టు వారు ఆదేశిస్తూ, యదాతథస్థితిని కొనసాగిస్తూ ఉత్తర్వులిచ్చారు. దీనిపై ఇరిగేషన్ కొంట్రాక్టు వేశారు గానీ, స్టేటస్‌కో మాత్రం వెకెట్ కాలేదు. ఇలా ఒకటికాదు..,దుమ్ముగూడెం నుంచి సత్తుపల్లి దాకా అన్నీ సమస్యలే. చెప్పుకుంటూ పోతే..,గ్రంధాలు గ్రంధాలవుతాయి. అందుకే కొన్ని మచ్చుకి మాత్రమే ఉదహరించడం జరిగింది. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే..,వీరందరికీ భూసేకరణ పేమెంట్లు చెల్లిస్తేనే తప్ప బండి కదలదు..,కాదు..కాదు, కదలనివ్వరు. డబ్బుల్లేవని కొందరు ఇంజనీర్లే పెదవి విరుస్తున్నారు. మరి ఫండ్ ఎప్పుడు రావచ్చని అడిగితే..,"ఏమోనండీ ఏం చెప్పేలా లేదు " అంటూ శాఖాపరప్రముఖులు చాలామంది నొసలు చిట్లిస్తున్నారు. అంటే ఇంక రావా ఎంటి ? రాకపోతే ప్రతిష్ఠమాటేమిటో మరి. కాలువల తవ్వకాల్లో అనేకచోట్ల "జీరోడెప్త్" ప్రదేశాల్లోనూ లోతుగా తవ్వినట్లు ఎంబిలు చేశారనే దానిపై ఆసక్తికర సమాచారాలు..,శాఖాపరంగానే బయటికొస్తున్నాయి. అంటే సాంకేతిక అంశాలకు సంబంధించి కూడా లొసుగులున్నాయంటూ వస్తున్న వార్తలపై తొందరపడి స్పందించరాదు. పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత మాత్రమే మాట్లాడాలి. ఎందుకంటే నేరుగా రా ష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ ఆధీనంలో ఉన్నట్టి ఇరిగేషన్ శాఖలో అంత తేలిగ్గా విమర్శలకు అవకాశం ఇవ్వరనేది అందరికీ తెలిసిందే.

# భావితరాలకు గుర్తుండే విధంగా భక్తరామదాసు జయంతి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి..)

వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడైన శ్రీభక్తరామదాసు జన్మస్థలమైన నేలకొండపల్లి లోని శ్రీభక్తరామదాసు ధ్యాన మందిరం నందు ఈ నెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, జిల్లా కలెక్టర్, జిల్లా పాలనా యంత్రాంగం, భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం, స్థానిక శ్రీభక్తరామదాసు విద్వత్ కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో జరుపనున్న శ్రీభక్తరామదాసు 390వ జయంతి ఉత్సవాలను తొలిరోజైన బుధవారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం నందు లాంచనంగా ప్రారంభమైనాయి. తొలుత భక్తరామదాసు ధ్యాన మందిరం వద్ద స్థానిక పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌లకు వేదపండితులు, విద్వత్ కళాపీఠం కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. భక్తరామదాసు ధ్యాన మందిరం నందు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ప్రత్యేక పూజలు చేసారు. వారిరువురికి వేదపండితులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ జయంతి ఉత్సవాలను స్థానిక పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అంతకు ముందు భక్తరామదాసు కాంస్య విగ్రహంకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్బంగా జరిగిన భక్తరామదాసు జయంతి ఉత్సవాల ప్రారంభ సభలో పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ అందరికి గుర్తుండే విధంగా ప్రతి సంవత్సరం భక్తరామదాసు జయంతి ఉత్సవాలను జరపాలని ఆయన చెప్పారు. ఇటీవల నేలకొండపల్లి గ్రామ పంచాయితీకి ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.10కోట్లు నిధులు ఇస్తున్నట్లు ప్రకటించారని, ఆనిధులలో కొంత భాగం భక్తరామదాసు ధ్యాన మందిరం అభివృద్ధికి కేటాయించాలని ఆయన చెప్పారు. భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణంను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. అలాగే, నేలకొండపల్లి గ్రామంలోని అన్ని వీధులను సిసిరోడ్లుగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ నెల రోజులలోగా భక్తరామదాసు ఆడిటోరియం నిర్మాణం పనులు పూర్తి చేయించాలని ఆయన ఆర్అండ్‌బి ఆధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మూడు రోజుల పాటు జరిగే భక్తరామదాసు జయంతి ఉత్సవాలను అందరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డ బొందయ్య, శీలం వెంకటలక్ష్మీ, భద్రాద్రి దేవస్థానం సూపరిండెంట్ సాయిబాబా, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, జిల్లా టూరిజం ఆఫీసర్ సుమన్‌చక్రవర్తి, నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సామిత్రిరమేష్, విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, హరి శ్రీనివాసరావు, దేవులపల్లి సుధాకరరావు, నంచర్ల దేవవరప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, నేలకొండపల్లి గ్రామంలోని పాతబస్టాండ్ వద్ద గల భక్తరామదాసు విగ్రహంకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పూలమాల వేసి పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు యలమద్ది లెనిన్, ప్రధాన కార్యదర్శి పాలడుగు పూర్ణచంద్రప్రసాదు, సభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, వాసం లక్ష్మయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, జివిరమణగుప్తా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకోవడం కర్తవ్యంగా భావించాలి



## జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త: ఓటు హక్కును వినియోగించుకోవడం అన్నది కనీస కర్తవ్యంగా భావించాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టరు మాట్లాడుతూ సొంత అవసరాలను సైతం పక్కన పెట్టి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించ కోవాలన్నారు. ఇప్పటికే అక్షరాస్యత 70 శాతం దాటిందని, 66 శాతం ఓటుహక్కును వినియోగించుకొంటున్నారని, అందువల్లనే ప్రతి సంవత్సరం 3 శాతంగా ఓటురు నమోదు ఉండాలనే ఉద్దేశ్యంతో 18 సం॥లు దాటిన ఓటర్లను గుర్తించి నమోదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, ఆర్డీవో కొమురయ్య, అధికారులు సూర్యనారాయణ, తహసీల్దార్ నాగభవాని, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వృద్ధులైన ఓటరును ఘనంగా సన్మానించారు.

# ఖమ్మం సీపీగా కొల్లు సురేష్ కుమార్!

(మొదటి పేజీ తరువాయి..)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా ఉంటూ బదిలీపై ఖమ్మం సీపీగా వచ్చారు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ సేవలకు గాను డీజీపీగా ప్రశంసలు పొందారు. సురేష్‌కుమార్‌కు ఖమ్మంపై పూర్తి అవగాహన ఉంది. ఇక్కడ పనిచేసినప్పుడు కూడా ఆయనకు జిల్లాలో మంచి పరిపాలనాదక్షుడిగా పేరు తెచ్చుకున్నారు. చాలా రోజుల నుంచి ఆయన వస్తాడని ప్రచారం జరుగుతుంది. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం సీపీగా పోస్టింగ్ ఇచ్చింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు మరి కొద్ది నెలల్లో జరగనుండడంతో ప్రభుత్వం ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది.

# నియోజకవర్గంపై వరాలు కురిపించిన మంత్రి కేటీఆర్

## ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త: గత రెండు రోజులుగా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ హైదరాబాద్ పర్యటనలో ఉండి నియోజక వర్గ అభివృద్ధి కొరకు పలు శాఖల అధికారులను కలవడంతో పాటు మంత్రి కేటీఆర్‌ను బుధవారం కలిశారు. ప్రధానంగా జిల్లాలో ఎంపీడీవో కార్యాలయం నిర్మాణ విషయంలో భూములు కోల్పోతున్న గిరిజనులకు న్యాయం చేయాలని, వారికి అండగా ఉండాలని కోరారు. పట్టణ సుందరీకరణ పనులలో భాగంగా మంజూరు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా కేసముద్రం మండలంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటుచేయాలని, తెలంగాణ ఉద్యమ సమయం నుండి నిరంతరం రాత్రనక, పగలనక కష్టపడుతున్న జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరగా అందుకు దానికి మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తామని భవిష్యత్తులో జిల్లా అభివృద్ధికి ఎన్ని నిధులైనా సమకూరుస్తానని ఎల్లవేళలా సహకరిస్తానని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు హామీ ఇస్తూ మంత్రి కేటీఆర్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, దుర్గేష్, శ్రీను, రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు పెరిగాయి

## తపాలశాఖ ములుగు ఇన్స్‌పెక్టర్ సిహెచ్.రామ్మూర్తి

ములుగు, జనవరి 25, ప్రభాతవార్త : తపాలశాఖ లోని అన్ని పోస్టల్ పథకాలకు వడ్డీ రేట్లు పెరిగాయని, ములుగు సబ్ డివిజన్ తపాలశాఖ ఇన్స్‌పెక్టర్ సిహెచ్. రామ్మూర్తి అన్నారు. భారత ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని పొదుపు పథకాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి పోస్టాఫీస్ వడ్డీ రేట్లు సవరిస్తూ ఉంటుందని, ఇందులో భాగంగా జనవరి 1 నుండి పోస్టాఫీస్ వడ్డీ రేట్లు భారీగా పెంచిందని, వాటికి సంబంధించిన వివిధ స్కీముల వడ్డీ రేట్లను వివరించారు. సేవింగ్స్ అకౌంట్ 4 శాతం, రికరింగ్ డిపాజిట్ అకౌంట్ 5.8 శాతం, టైం డిపాజిట్ అకౌంట్ సంవత్సరానికి 6.6 శాతం, 2 సంవత్సరాలకు 6.8 శాతం, 3 సంవత్సరాలకు 6.9 శాతం, 5 సంవత్సరాలకు 7 శాతం, మంత్లీ ఇన్కమ్ స్కీం అకౌంట్ సంవత్సరానికి 7.1 శాతం, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ అకౌంట్ 7 శాతం, కిసాన్ వికాస్ 7.2 శాతం, సీనియర్ సిటిజెన్ అకౌంట్ కి 8 శాతం, సుకన్య సమృద్ధి అకౌంట్‌కి 7.6 శాతం, పిపిఎఫ్ అకౌంట్‌కి 7.1 శాతం వడ్డీ లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు.


# సహజ పర్యావరణాన్ని కాపాడటం మన బాధ్యత

## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

ములుగు, జనవరి 25, ప్రభాతవార్త : అడవులు, నదులు, వన్యప్రాణు లతో పాటు సహజ పర్యావరణాన్ని రక్షించడం మనందరి బాధ్యత అని ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డా. కళకోట విజయ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన జంతు సంరక్షణ పక్షోత్సవాల కరపత్రాను కలెక్టర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు, నదులు, వన్యప్రాణులను పరిరక్షించాలని ఆయన సూచించారు. జంతువులపై కరుణ, దయ, జాలి చూపించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. కరుణాకర్, డా. నర్సింహ, డా. నవత, డా. విజయలక్ష్మీ మరియు సిబ్బంది బి. ప్రసన్న, ఎం. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# బలహీనవర్గాలపై దాడులను నిరసిస్తూ కరపత్రం ఆవిష్కరణ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త,
జిల్లాలో బలహీనవర్గాలపై అగ్రకులస్తులు చేస్తున్న దాడులు నిరసిస్తూ బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ ఐక్యవేదిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం పట్టణంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల వద్ద ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు ఆధ్వర్యంలో ఐక్య వేదిక నాయకులు ఆవిష్కరించారు. గత డిసెంబర్‌లో న్యాయవాదులు క్రిష్టఫర్– అనురాధ దంపతులపై ఓ అపార్ట్ మెంట్‌లో దాడి చేసిన వారిని ఇప్పటి వరకు అరెస్టు చేయలేదని, దాడి చేసిన వారు ఓ వామపక్ష నాయకుడికి దగ్గర బంధువుల కావడంతో ఈ కేసు నీరుకార్చటానికి ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటువంటి దాడుల గురించి పత్రికలు, టి.వీల్లో ప్రసారాలు, ప్రచురణలు జరిగాయి. అయినా ఏ ఒక్క పార్టీ కూడా దీనిపై స్పందించలేదని పేర్కొన్నారు. పేదలకు, బలహీనవర్గాలకు అండగా ఉంటామని చెపుతున్న కమ్యూనిస్టు పార్టీలు ఈ దాడిని పట్టించుకోలేదని ఆక్రోశించారు. కోర్టు ఎదుట నిరాహారదీక్షలు, వివిధరూపాల్లో ప్రదర్శనలు చేశామని అయినా చట్టం మాత్రం నిద్ర నటిస్తోందని ఆక్షేపించారు. పేదలకు తామే అండగా ఉంటామని ప్రకటిస్తున్న కమ్యూనిస్టులు, చట్టాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం కూడా క్రిష్టఫర్ అనురాధ దంపతులపై జరిగినటువంటి దాడులు ఇక ముందు జరగకుండా ఉండే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే దాడులు చేసిన వారి వెనక ఏదో ఒక శక్తి గట్టి అండ ఉందనేది స్పష్టంగా తెలుస్తుందని పేర్కొంది. ఇటువంటి సంఘటనలను సమర్థవంతంగా ప్రభుత్వ యంత్రాంగం అడ్డుకోపోతే నష్టయితే శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశాలుంటాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ఎంత మాత్రం సమర్థనీయకాదని వివరించారు. న్యాయవాదులపై దాడులు చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండు చేసింది. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు, కన్వీనర్ గుంతేటి వీరభద్రయ్య, కో కన్వీనర్లు పెరుగు వెంకటరమణ యాదవ్, బానోత్ భద్రునాయక్, షేక్ అబ్దుల్ రహమాన్, లిక్కి కృష్ణారావు యాదవ్, దాసరి శ్రీను, నగరికంటి సంజీవరావు, ఉపేంద్ర సాహూ, చెరుకుపల్లి నాగేశ్వరరావు, క్రాంతికర్, గుండెపోగు అకిల్, రావుల వెంకటేశ్వర్లు, ఉపేంద్రనాయక్, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# తొలిదశ తెలంగాణ ఉద్యమనేత విఎన్.రావు మృతి



## - కేశవాపురంలో విషాదం...

తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త
తొలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో ఐఎన్‌టీయూసిలో చురుకైన పాత్ర పోషించి అటు సంఘానికి, ఇటు కాంగ్రెస్ పార్టీలో తనదైన శైలిలో పోరాటాలు నిర్వహించి గుర్తింపు తెచ్చుకున్న వనిగండ్ల నర్సింహారావు (విఎన్.రావు) (65) మృతిచెందారు. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. కొత్తగూడెం ఆర్టీసి డిపోలో సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన ఐఎన్‌టీయూసిలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేయడంతో పాటు మాజీ కేంద్ర మంత్రి పి.వి. రంగయ్యనాయుడుతో సత్సంబంధాలు కలిగి ఐఎన్‌టీయూసి విభాగాన్ని బలోపేతం చేశారు. ఆయన స్వగ్రామం కేశవాపురంలో అప్పట్లో సిపిఎం పార్టీ బలంగా ఉండగా విఎన్. రావు అనేక సార్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రంగయ్యనాయుడు కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలోనే కేశవాపురంలో దివంగత రాజీవ్‌గాంధి విగ్రహాన్ని నెలకొల్పి ప్రత్యర్థులకు సవాల్ విసిరారు. ఆయన మరణంతో కేశవాపురంలో విషాదం నెలకొనగా ఖమ్మంలో ఆశ్రు నివాళులతో అంత్యక్రియలు నిర్వహించారు. నరసింహారావు భార్య, కుమారుడు, కుమార్తె ఉండగా సర్పంచ్ వనిగండ్ల అలైఖ్య, అశోక్, మాధవరావు, వనిగండ్ల వెంకటేశ్వరరావుతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# ఓటు పట్ల అవగాహన కలిగి ఉండాలి




కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:
ఓటు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ కోట రవికుమార్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలకు ముగ్గుల పోటీలను బుధవారం నిర్వహించారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ద్యార్థులు సమిష్టిగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తహశీల్దార్ రవికుమార్ మాట్లాడుతూ రాబోయే ఓటర్లుగా మార్పు చెందే విద్యార్థులు ఓటుహక్కు వినియోగంపై తప్పనిసరిగా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని తద్వారానే సరైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవిస్తున్న వారు ఓటరుగా సరైన వ్యక్తిని ఎన్నుకోని బాధ్యత అందరి మీద ఉందని, ఓటర్లు అవగాహన పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణానాయక్, ఎం.రమణ, శంకరయ్య, శ్రీకాంత్, ఉపాధ్యాయులు, ఎస్‌వో సైదులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా తాహశీల్దార్ కోట రవికుమార్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. సభలు, సమావేశాలు, ర్యాలీలు, పోటీల ద్వారా ఓటు ప్రధాన్యతపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి చైతన్య పరిచారు.

## అందరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలి

కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:



ముచ్చర్ల పంచాయితీలో ప్రజలు అందరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కోరారు. బుధవారం స్థానిక ఆరోగ్య ఉపకేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ సందర్శించారు. అనంతరం కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యసిబ్బందిచేత పరీక్షలు చేయించి కళ్ళ అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి చందన, హెచ్‌ఇవో బి.దూప్‌సింగ్, హెల్త్ సూపర్‌వైజర్ నరేందర్‌నాయక్, హెల్త్ అసిస్టెంట్ గోవిందా తిరుమలయ్య, పంచాయితీ కార్యదర్శి బి రవికుమార్, ఎన్ఎంలు చంద్రిక, బూలమ్మ, వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, మూడ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి వరి నాట్లపై రైతులకు అవగాహన

కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో ఆదర్శ రైతు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి వ్యవసాయ పొలంలో యాసంగి పంట వరినాట్లు వేస్తున్న క్రమంలో నాట్లు వేసే క్షేత్రాలను బుధవారం ఎవో బి.తారాదేవి పరిశీలించి రైతులతో భాస్వరం ఎరువును కరిగించు బ్యాక్టీరియా ద్రావణంలో వరి నారును ముంచి నాటు పెట్టే విధానం మీద డెమోన్‌స్ట్రేషన్ చేసి చూపించి రైతులతో నాటు వేయించడం జరిగింది. భూమిలో వేయుట 2కిలోల జీవన ఎరువును 200కిలోల పశువుల ఎరువుతో కానీ వాళ్ళ పాముల యువతకాన్ని కలిపి వారం రోజుల పాటు నీడలో ఉంచి పంట వేసుకునే సమయంలో లేదా ఆఖరిదుక్కిలో అంటే విత్తిన వెంటనే నీటి తడిచి సమానంగా చల్లుకోవాలని, నారును ముంచి వాడే పద్ధతి.... నారుమడి పంటలలో ఈ పద్ధతి బాగా ఉపయోగపడుతుంది. ఒక కిలో జీవన ఎరువు పీఎస్బీ పొడిని 10లీటర్ల నీటిలో 1:10నిష్పత్తిలో బాగా కలిపి ద్రావణం తయారు చేసుకొని నారును ముఖ్యంగా వేరు భాగాలను ద్రావణాల్లో మునిగేలా 15నుంచి 20నిమిషాల పాటు ఉండాలి.

# నేరాలు-దారుణాలు

## మా భూమిని మాకు ఇప్పించండి




కల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త
తల్లాడ మండలం అంజనాపురం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ కమిటీ వారు ఆక్రమించి దేవాలయం నిర్మించి పూజా పురస్కారాలు నిర్వహిస్తున్నారని మా భూమిలో వెలిసిన మా దేవునికి పూజలు చేయొద్దు, గుడిలో రావద్దు, మా స్థలంలోకి వెళ్ళవద్దు మీకు సంబంధం లేదు అంటూ కొందరు వ్యక్తులు తమపై ఒత్తిడి చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆ గ్రామ గోసు శ్రావణి కల్లూరు ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ అంజనాపురం నివాసం ఆగు గోసు వెంకయ్యకు సంబంధించిన సర్వే నెం. 129/ఏ లో 1.2 కుంటల స్వంత భూమి ఉందని, అదే భూమిలో ఆంజనేయస్వామి విగ్రహం లభించిందని, ఆ దేవునికి పందిరి వేసి పూజలు, పురస్కారాలు చేస్తూ ఉన్నారు. దానికి సంబంధించిన మరి కొంత ఆక్రమించి తమను ఇబ్బందుల పాలు చేస్తున్నారని, నందిగం శ్రావణి, గోసు భద్రమ్మ, మల్లిడి అరుణ, బడుగుల లక్ష్మి, అల్లాడి వేలాద్రి, వడ్డేపూడి రుక్మిణి వారి కుటుంబ సభ్యులు వాపోయారు. ఈ విషయమై ఆర్డిఓ తల్లాడ తహశీల్దార్‌కు విచారణకు ఆదేశాలు ఇచ్చారు.

## కిష్టారం ఓసీలో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి



సత్తుపల్లి, జనవరి 25, ప్రభాతవార్త:
సత్తుపల్లి మండలం, కిష్టారం ఓపెన్ కాస్టులో మైన్ ప్రారంభించిన దగ్గర నుంచి గతంలో ఎన్నడూ లేనటువంటి ఉత్పత్తి మంగళవారం అత్యధిక స్థాయిలో ఉత్పత్తి సాధించినట్లు ప్రాజెక్టు అధికారి ఎంఎ నర్సింహారావు బుధవారం పత్రికలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ షిఫ్ట్‌లో ఆల్ టైమ్ అధిక ఉత్పత్తి సాధించిన బి రిలే ఉద్యోగుల ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓసీ మేనేజర్‌తో పాటు ఇంజనీర్లు వీరప్రసాద్, మాధవరావు, జగదీష్, బిరిలే ఇంచార్జి పి. శ్రీనివాస్, టీబీజీకెఎస్ ఫిట్ సెక్రటరీ గాదె మురళీ కృష్ణ, సంక్షేమాధికారి సందీప్, మరియు బిరిలే ఉద్యోగులు పాల్గొన్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం



మధిర, జనవరి 25, ప్రభాతవార్త :
పట్టణ పరిధిలోని వైరా ఏరు నుండి అక్రమంగా అర్ధరాత్రి వేళల్లో ఇసుకను తరలిస్తున్న 2ట్రాక్టరను బుధవారం రెవిన్యూ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గత కొంతకాలంగా చీకటి దందాగా మారిన ఈ ఇసుక అక్రమ రవాణాపై మడుపల్లి గ్రామానికి చెందిన పలువురు, సీపీఐ నాయకులు పెరుమాళ్ళ పల్లి ప్రకాష్‌రావు మంగళవారం అర్ధరాత్రి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఈ విషయాన్ని మధిర పట్టణ పోలీసులకు రెవిన్యూ యంత్రాంగానికి సమాచారం అందించడంతో స్పందించిన వారు 2ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకొని తహశీల్దార్ కార్యాలయం ఆవరణకు తరలించారు.




# దుమ్ముగూడెంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జాతీయ ఓటర్ దినోత్సవాన్ని దుమ్ముగూడెం మండలంలో బుధవారం పలు గ్రామాలలో నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో లక్ష్మీనగరంలోని మానవ హారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ నమోదుపై ప్రజలకు వివరించారు. గౌరవరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు తహసిల్దార్ చంద్రశేఖర్ ఎంపీపీ రేసులక్ష్మి చేతులమీదుగా బహుమతుల ప్రధానం నిర్వహించారు. నడికుడి గ్రామ పంచాయతీలో బి.కొత్తగూడెం గ్రామంలో స్థానిక సర్పంచ్ తెల్లం రామకృష్ణ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రధానం నిర్వహించారు. బండారుగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం గ్రామంలో ర్యాలీ చేసి మానవహారాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






## ఆదివాసీ చట్టాలు కాపాడే దిశగా ఉద్యమించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఏజెన్సీలో ఉన్న ఆదివాసీ చట్టాలను కాపాడే దిశగా ఆదివాసీలంతా ఐక్యంగా ఉండి ఉద్యమించాలని ఏవీఎస్పీ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర పిలుపునిచ్చారు. మండల పరిధిలోని చిన్నకమలాపురం గ్రామంలో కోరం రామకృష్ణ అధ్యక్షతన ఆ సంఘ సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా మల్లు దొర మాట్లాడుతూ .. ఆదివాసీల అభివృద్ధికి గుండె కాయలాంటి చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వ అధికారులు తాత్సారం చేస్తున్నారని ఆదివాసీల అభివృద్ధి కోసం ఆనాటి ప్రభుత్వాలు తీసుకువచ్చిన చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కోర్టుల్లో కేసులు వేస్తున్నారని, వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని ఆదివాసీలు ఐక్యంగా ఏజెన్సీ చట్టాల అమలుకు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోయం వినోద్, కుర్సం మహేష్, కుర్స చంటిదొర, కణితి ధర్మరాజు, వెంకట్, రామకృష్ణ, ప్రసాద్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై వాలంటీర్‌లకు శిక్షణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని తూరుబాక గ్రామంలో చైల్డ్‌ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ టీం ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న వాలంటీర్లకు ఎయిడ్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. స్థానిక ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ, కార్యదర్శి రవికుమార్ ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ సూపర్‌వైజర్ టి.మధుబాబు వాలంటీర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ .. హెచ్ఐవీ ఎలా సోకుతుంది. వ్యాధి లక్షణాలు చికిత్స వాలంటీర్ల బాధ్యత తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. లింక్ వర్కర్ బి.జరీనా మాట్లాడుతూ .. యువత హెచ్ఐవీ, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవీ సోకిన వారిపై వివక్షత చూపకూడదని ఆమె తెలిపారు. లింక్ వర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్స్‌లు, విజయనిర్మల, వనజాక్షి, సరళ, వీరాకుమారి, ఎయిడ్స్ వాలంటీర్లు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వివేక్ రామ్ అధ్యక్షతన బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వివేక్ రామ్ మాట్లాడుతూ.. ప్రతి మనిషికి ఓటు హక్కు అనేది తప్పనిసరి అని, ఓటు వేయటంలో ఉన్నటువంటి ప్రయోజనాలు నిజాయితీగా ఓటు వేసే ప్రజలను పరిపాలించే నాయకున్ని ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బాగుపడుతుందని ఆయన అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవానలి, ప్రజాసమయ వ్యవస్థలో ఓటుదే ప్రధాన పాత్ర అని, మార్పు కోసం ప్రజా శ్రేయసు కోసమే, ఓటు ప్రతి పౌరుడికి హక్కు తప్పనిసరి అని అన్నారు. ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏఈ వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, గోడపర్తి రఘు, టీపీ స్వాతి, రవి, శివ, కిషన్, మోహన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు

బూర్గంపహాడ ప్రభాతవార్త:



రోటరి క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా వారి ఆధ్వర్యంలో దిశాయ్ ఇంస్టిట్యూట్ సమన్వయంతో టీఎస్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కెరీర్ గైడెన్స్ కోసం ఆర్‌సి ఇన్ భద్రా బృందం ఆన్లైన్ పరీక్షను నిర్వహించారు. మొత్తం 168 మంది విద్యార్థులు పరీక్షకు ప్రయత్నించారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు టి.యస్.భాస్కర్‌రావు, రోటరీ క్లబ్ కార్యదర్శి డాక్టర్ టి.విజయ్‌కుమార్, ఎన్.సత్యనారాయణ, టిఎస్ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యాలక్ష్మి, సాయిరామ్, గిరీఫ్, ఖాదర్, బాషా, ఎం.శ్రీనివాస్, సుధాకం "రెడ్డి, మురళి, దీలిప్, మహేష్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు చెక్

**-గోదావరి వద్ద వేసిన ర్యాంపును తొలగించిన అధికారులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని గంగోలు గ్రామ సమీపంలో గోదావరి నది వద్ద అక్రమంగా చేస్తున్న ఇసుక రవాణాకు దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు బుధవారం చెక్ పెట్టారు. కొంతమంది రాత్రివేళల్లో గంగోలు గ్రామసమీపంలో ఉన్న గోదావరి వద్ద నుండి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సమాచారం మేరకు దుమ్ముగూడెం తహసిల్దార్ కే.చంద్రశేఖర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు గోదావరి సమీపంలో వేసిన ర్యాంపును జేసీబీ సహాయంతో తొలగించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ చంద్రశేఖర్ హెచ్చరించారు.



## ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలి

### అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్

మరిపెడ, జనవరి 25, ప్రభాతవార్త:



అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2వ కంటివెలుగు కార్యక్రమం లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం మండలంలోని ఎడ్జర్ల గ్రామంలో కొనసాగుతున్న కంటివెలుగు కార్యక్రమంలో అధికారుల పనితీరును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానవ శరీరంలో జ్ఞానేంద్రియాలు అతి ముఖ్యమైనవన్నారు. అందుకే పేద ప్రనజల మీద ఆర్థికభారం పడకుండా ప్రభుత్వమే కోట్ల రూపాయలు వెచ్చించి ఈ కార్యక్రమానికి సిఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నారు. వైద్యసిబ్బంది ఈ కార్యక్రమంపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి వయోవృద్ధులను ఇంటి నుండి కంటి వైద్య శిభిరానికి ఆటోలలో తీసుకురావాలన్నారు. ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ఇంటింటా తిరిగి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, సర్పంచ్ చిత్తనూరి అనూష వెంకన్న, ఎంపీడీవో కేలోతు ధన్‌సింగ్, ఎపిఎం రాములు, ఎపివో మంగమ్మ, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం వెంకయ్య

మహబూబాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:

గాంధీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని గాంధీ స్మారక నిధి సౌత్‌జోన్ కాన్ఫరెన్సులో తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం వెంకయ్య ప్రజలకు బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు కృషి చేసి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టడంలో కీలక పాత్ర పోషించిన జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను, వారి ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కర్నాటక రాష్ట్రం బెంగళూరులో ఈ నెల 21 నుండి 23 వరకు జరిగిన సౌత్ జోన్ గాంధీ స్మార్త అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గాంధీయవాది, తెలంగాణ స్వాతంత్ర సమరయోధుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం వెంకయ్య, తెలంగాణ గాంధీ స్మారక నిధి కార్యదర్శి కోదాటి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాంధీ సూక్తులను, ఆశయాలను ప్రజలందరూ అలవర్చుకొని వారి సిద్ధాంతాల పట్ల ఆకర్షితులు కావాలన్నారు. అదేవిధంగా బెంగళూరులోని కస్తూర్బా పిల్లల ఆశ్రమాన్ని ప్రతినిధులు సందర్శించి ఆశ్రమ అభివృద్ధి కోసం విరాళం అందించారు. సౌత్‌జోన్ గాంధీ స్మార్త నిధి ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాల నుండి గాంధీయవాదులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి




**మధిర, జనవరి 25, ప్రభాతవార్త :** రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును మనందరి బాధ్యతగా గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని మధిర తహాశీల్దార్ రాళ్ళబండి రాంబాబు బుధవారం పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని శీలంఒ పుల్లారెడ్డి మెమోరియల్ డిగ్రీ పీజీ కళాశాలలో డైరెక్టర్, కరస్పాండెంట్ శీలం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులచే ప్రతిజ్ఞను చేయించిన ఆయన అనంతరం నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాజ్యాంగం ధేవ ప్రజలకు ప్రజాస్వామ్యుతంగా ప్రజా ప్రతినిద/లను ఎన్నుకునే హక్కును బాధ్యతగా ఓటు హక్కు ద్వారా కల్పించిందని అన్నారు. 18ఏళ్ళు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై యువతలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు యువత బాధ్యతరహితమైన పాత్ర నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శీలం వెంకటరెడ్డి, మండల డిప్యూటీ తహాశీల్దార్ కె రాజేష్, ఎంఎస్‌పి జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ మాధవరెడ్డి, ఎంఎస్‌పి జిల్లా కో ఆర్డినేటర్ రెవిన్యూ అధికారులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ మధిర పేర గడపగడపకు కమలన్న

### - మధిర పట్టణంలో పాదయాత్రకు లింగాల శ్రీకారం- కేసీఆర్ పాలనలోనే మధిర పట్టణ అభివృద్ధి



**మధిర, జనవరి 25, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను తెలుసుకోవడంతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసే దిశలో భాగంగా గుడ్ మార్నింగ్ మధిర పేరుతో గడపగడపకు కమలన్న కార్యక్రమానికి బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ శ్రీకారం చుట్టారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని 1, 2,8,19వ వార్డులలో ఆయన పర్యటించారు. ఆయా ప్రాంతాలలో ప్రజలతో విద్యార్థులతో యువకులతో వృద్దులతో కలిసిన ఆయన ఆ ప్రాంత సమస్యలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పరిశీలనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మధిర నియోజకవర్గంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి రూ. 100ల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. మధిర పట్టణంలో మున్సిపాలిటీ పరిధలో రూ. కోట్లతో వంద పడకల ఆస్పత్రి సమీకృత మార్కెట్ భవన నిర్మాణం రహదారుల విస్తరణ సెంట్రల్ లైటింగ్ మధిర చెరువును పర్యాటకంగా సుందరీకరణ పనులను చేపట్టడం జరిగిందని లింగాల పేర్కొన్నారు. అభివృత్తిపై దృష్టితో ఇటీవల ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో మధిర పట్టణ అభివృద్ధి కోసం మరో రూ. 30కోట్లు నిధులు సీఎం కేటాయించడం జరిగిందని, దీని ద్వారా మధిరపై టీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విధంగా దృష్టి సారించారన్నది వెళ్ళడౌతుందని పేర్కొన్నారు. ప్రజలు, మేధావులు, విద్యావంతులు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వానికి సీఎ కేసీఆర్‌కి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఈ ప్రాంతానికి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన నాయకులు ఎన్నికల అప్పుడు మాత్రమే తిరుగుతూ మాయమాటలు చెప్పడం ప్రభుత్వంపై విమర్శలు చేయడం చేస్తున్నారని విజ్ఞులైన మధిర ప్రజలు దీనిని గుర్తించాలని లింగాల కమల్‌రాజు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, జయకర్, కౌన్సిలర్‌లు ఇక్బాల్, వైవి అప్పారావు, కో ఆప్షన్ సభ్యులు కొటారి రాఘవరావు, సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్, తెరాస నాయకులు శీలం వెంకటరెడ్డిలతో పాటు పట్టణ టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



**మధిర,జనవరి 25, ప్రభాతవార్త :** ఫిబ్రవరి 11న నిర్వహించే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ డి దీరజ్‌కుమార్ బుధవారం కోరారు. ఈ సందర్భంగా మధిర కోర్టు హాల్‌లో మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అదనపు జడ్జి కోర్టుల పరిధిలోని పోలీస్ స్టేషన్‌లు ఎక్సైజ్ స్టేషన్ ఎస్‌హెచ్‌వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాజీకి అనుకూలంగా ఉండే కేసులకు సంబంధించి కక్షిదారుల మధ్య రాజి వాతావరణాన్ని కురుర్చి కేసుల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఇప్పటిలాగే జాతీయ స్థాయిలో నిర్వహించే మెగా లోక్ అదాలత్‌కు సంబందించి మధిర కోర్టుల పరిధిలో కేసుల పరిష్కారంలో ముందుండాలని ఆయన ఆకాంక్షించారు. రాజీతో కేసుల పరిష్కారానికి నిర్వహించనున్న ఈ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జడ్జి కోరారు. ఈ కార్యక్రమంలో ఎపీపీలు నాగలక్ష్మి, భద్రయ్య, కోర్టు సూపరింటెండెంట్ సత్యనారాయణ, బెంచ్ క్లర్క్ హనీషా, దివి, నాతో పాటు కోర్టు సిబ్బంది , కోర్టు కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కోరం కనకయ్య, మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** పింజరమడుగు తండాకు చెందిన వాంకుడోత్ సక్రియ ఇటీవల మరణించారు. వారి కుటుంబాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ లు బుధవారం పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. .తండ్రిని కోల్పోయిన పిల్లలకు చదువు నేర్పించడానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి తెలియజేసి వారి ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జాస్తిపల్లి లో కేంద్ర బృందం పర్యటన

**కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం జాస్తిపల్లిలో కేంద్ర బృందం బుధవారం పర్యటించి క్షేత్రస్థాయిలో గ్రామ పంచాయితీ, ఉపాధి హామీ రికార్డులను తనిఖీ చేశారు. నర్సరీ, వైకుంఠధామం, గతంలో చేసిన గ్రామ పంచాయితీ, ఉపాధి హామీ పనులను కూడా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిక్కిలి కళావతి, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పివీఎస్ఎన్ గుప్తా, మండల పంచాయితీ అధికారి జీవీఎస్, ఏపీవో శ్రీరాణి, పంచాయితీ కార్యదర్శి తంబల రమేష్, టెక్నికల్ అసిస్టెంట్‌లు బావుసింగ్, సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్ రాంబాబు, గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర బృందం పింజరమడుగు పంచాయతీలో పర్యటించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జి.దేవి, ఉపసర్పంచ్ వింజం నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి అనురాధ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ ఓటర్ దినోత్సవం



**బోనకల్, జనవరి 25, ప్రభాతవార్త :** జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నళినీశ్రీ మాట్లాడుతూ..... జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యతను ఓటు నమోదు విధానం, ఓటును సద్వినియోగం చేసుకోవటం మొదలగు వివరములను విద్యార్థులకు తెలిపారు. 18 సంవత్సరములు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఈ సంవత్సరం నుండి ప్రతిఏటా 4సార్లు ఓటరు నమోదుకు అవకాశాన్ని భారత ఎన్నికల సంఘం కల్పించిందని తెలిపారు. అదే విధంగా ప్రజాస్వామ్యంలో ఓటు శక్తివంతమైన ఆయుదమని ఓటు హక్కును కుల, మత, బాషా, ప్రాంతీయ వాదాలకు, ఎటువంటి ఒత్తిడిలకు ప్రలోభాలకు లొంగకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో రామకృష్ణ, అధ్యాపకులు జోనాదన్‌బాబు, ఎన్ ప్రసాద్‌బాబు, ఇతర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓట్ల లెక్కింపు పద్దతిపై విద్యార్థులకు అవగాహన



**బోనకల్, జనవరి 25, ప్రభాతవార్త :** ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ఆళ్ళపాడు జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని కేవీఎం జడ్పీహెచ్ ఆళ్ళపాడు హైస్కూల్ నందు పిల్లలకు మాస్ పోలింగ్ ఓటు బ్యాలెట్ ద్వారా ఓటు వేసే విధానం పోలింగ్ బూత్ ఏర్పాటు చేసి ఓట్లు వేసే పద్దతిని ఓట్ల లెక్కించి, ఓట్ల లెక్కింపు పద్దతి పిల్లలకు ఓటు వేయించి బుధవారం అవగాహన కల్పించారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా పిల్లలకు క్రీడలను మర్రి తిరుపతిరావుచే ప్రారంభించి క్రీడలు నిర్వహించారు.



ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ..... పాఠశాల ఉపాధ్యాయులకు మాస్ ఎన్నికలు నిర్వహించినందుకు వారిని అభినందించారు. 18సంవత్సరముల నిండిన ప్రతి ఒక్కరూ నమోదు కావాలని ఈ సంవత్సరం నుండి ప్రతి ఏటా 4సార్లు ఓటరు నమోదుకు అవకాశాన్ని భారత ఎన్నికల సంఘం కల్పించిందని తెలిపారు. అదే విధంగా ప్రజాస్వామ్యంలో ఓటు వక్తివంతమైన ఆయుదమని ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలలో ఓటు హక్కును కుల, మత, భాషా, ప్రాంతీయ వాదాలకు, ఎటువంటి ఒత్తిడిలకు ప్రలోభాలకు లొంగకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ప్రధానోపాధ్యాఉలు రమేష్, శ్రీనివాసరావు, పుష్పవల్లి సుభాని, టీచర్ అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్దిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# 45 మందికి కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

*జూలూరుపాడు, జనవరి 25 - ప్రభాతవార్త:*

మండలంలో లబ్దిదారులకు వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ చెక్కులనరు పంపిణీ చేశారు. మొత్తం 45 మంది లబ్దిదారులకు రూ.45 లక్షల 5 వేల 220 కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులతో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులను 7 గురికి రూ.2 లక్షల 36 వేల 500ను అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విల్సన్, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీపీ లావుడ్యా సోనీ, వెంగన్నపాలెం సర్పంచ్ సావిత్రి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ దుద్దుకూరి



మధుసూధన్‌రావు, కో ఆప్షన్ మెంబర్ లతీఫ్, రైతుబంధు సమన్వయసమితి మండల అధ్యక్షుడుయదలపల్లి వీరభద్రం, పొన్నెకంటి సతీష్, సున్నా రంగారావు, ఎస్కే మైబు, చౌడం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*చంద్రుగొండ, జనవరి 25 - ప్రభాతవార్త:*




చంద్రుగొండలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో తహసీల్దార్ రవికుమార్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ ప్రసన్న, ఆర్ఐ ముత్తయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*చుంచుపల్లి, జనవరి 25 - ప్రభాతవార్త:*



మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహజంచారు. ఎంపీపీ బాదావత్ శాంతి అధ్యక్షతన ఓటు దాని విశిష్టత అంశంపై కార్యక్రమం జరిగింది. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఓటు అనేది శక్తివంతమైన ఆయుధమని, ఓటర్లు కోరుకున్న పాలక వర్గాలను ఎన్నికల్లో ఎన్నుకునే అవకాశం ఓటర్లకు మన భారతరాజ్యాంగం కల్పించిందని అన్నారు. ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, ఏఈ నాగేందర్, ఎంపీపీలు వట్టికొండ మల్లికార్జున్‌రావు, అచ్చా నాగమణి, ఇళ్ల పరమేష్, కూసన వీరభద్రంలు పాల్గొన్నారు.

## మానవత్వం మరచిన గూడెం వైద్యులు: కామేష్

*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ప్రైవేట్ డాక్టర్లు మానవత్వం మరిచి వ్యవహరిస్తున్నారని, వారి నిర్లక్ష్యం కారణంగా అమాయకులు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...జిల్లా కేంద్రంగా మారిన పట్టణంలో కనీస వైద్య సౌకర్యాలు కరువయ్యాయని, ప్రైవేట్ డాక్టర్లు 24 గంటలు అందుబాటులో ఉంటామని, బోర్డులు ఏర్పాటు చేసి రాత్రి 10 గంటలు దాటితే ఇండ్లలో నుంచి బయటకు రావడం లేదని మండిపడ్డారు. అత్యవసర కేఉసులు వస్తే అక్కడ పనిచేసే సిబ్బంది వైద్యులు లేరని చెప్తున్నారని, అత్యవసర వైద్య సహాయం అందించేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. తెల్లవారుజామున గుండెపోటుతో ఆస్పత్రిలో చికిత్సకు వచ్చిన వ్యక్తి రెండు గంటల పాటు తిరిగి తిరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించారని, నియోజకవర్గంలో వైద్య పరిస్థితికి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, అల్లకొండ శరత్, తొర్తి నవీన్, కోళ్లపూడి ప్రవీన్‌కుమార్, ధనుంజయ్‌లు పాల్గొన్నారు.




## ఏరియా జీఎంను కలిసిన నాయకులు

*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:*



ఏరియా జీఎం జక్కం రమేష్‌ను టీబీజీకేఎస్ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ధన్‌బాద్ ఏరియాలో డబుల్‌బెడ్‌రూం క్వార్టర్ల నిర్మాణం చేయవద్దని, ఇక్కడే జీవిస్తున్న వారు ఇబ్బందులు పడుతున్నారని తాము చేసిన విజ్ఞప్తికి జీఎం స్పందించి సహకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మందా నాగరాజు, శ్రీరాములు, కీర్తి ఓదయ్య, బాచి, శ్యాం, వినోద్, అశోక్, పోతరాజు ప్రసాద్, రంజిత్‌లు పాల్గొన్నారు.

## జిల్లా జ్యుడీషియల్ ఎంప్లాయిస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

*కొత్తగూడెం లీగల్, జనవరి 25 - ప్రభాతవార్త:*



జిల్లా జుడీషియల్ ఎంప్లాయిస్ క్యాలెండర్, డైరీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. జ్యుడీషియల్ విభాగంలో క్యాలెండర్, డైరీల ఆవశ్యకత ఎంతో ఉంటుందని, అలాంటి ఉపయోగకరమైన జుడీసెల్ క్యాలెండర్‌ను, డైరీలను ఉద్యోగులు తయారు చేయించడం అభినందనీయమని అన్నారు. 5 రామిశెట్టి రమేష్, దికొండ రవికుమార్, లగడపాటి సురేష్, మల్లి కార్జున్, శ్రీనివాసరాజు, నాగేశ్వరరావు, శ్రీరంగం రామకృష్ణ, నరేంద్ర కుమార్, హరినారాయణరెడ్డి, మీనాకుమారిలు పాల్గొన్నారు.

## సుజాతనగర్ పీహెచ్‌సీని వందపడకల ఆస్పత్రిగా మార్చాలి

*సుజాతనగర్, జనవరి 25 - ప్రభాతవార్త:*



మండలంలోని సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వందపడకల ఆస్పత్రిగా మార్చాలని టీవీపీఎస్ జిల్లా అద్యక్షుడు బుట్టి నరేష్ కోరారు. బుధవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఆస్పత్రిని వందపడకల ఆస్పత్రిగా మార్చడంతో పాటు 24 గంటలు వైద్య సేవలు అందించేలా వైద్యుడిని, సిబ్బందిని, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. టీవీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు

*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:*



సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం టీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పిలుపునిచ్చారు. రామవరంలోని ఏరియా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 27వ తేదీన అన్ని మైన్‌లు, డిపార్ట్‌మెంట్‌లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో చిలక రాజయ్య, ఎస్కే గౌస్, ఎండీ సత్తార్‌పాషా, నటరాజ్, సుద్దాల నరసింగం, శనిగరపు కుమార్, మోహన్‌రెడ్డి, కేశవరెడ్డిలు పాల్గొన్నారు.

## త్రివేణిలో స్పోర్ట్స్‌మీట్ సంబురాలు

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 25 - ప్రభాతవార్త:*



మండలంలోని స్థానిక త్రివేణి పాఠశాలలో బుధవారం స్పోర్ట్స్ మీట్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న విద్యతృష్ణ, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, క్రీడా నైపుణ్యం మెరుగుపర్చే దిశగా ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. జిల్లా హాకీ అసోసియేషన్ ట్రెజరర్, కోచ్ ఇమాం, పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, వీరేంద్ర చౌదరి, సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*పాల్వంచ, జనవరి 25 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యర్నం చిన్నప్పయ్య అధ్యక్షతన కళాశాల టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్, విద్యార్థులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ప్రతీ ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటుహక్కును ధైర్యంగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లుగా నమోదు కావాలన్నారు. ప్రొఫెసర్లు వెంకటేశ్వర్లు, సూరంపల్లి రాంబాబు, అరుణకుమారి, వనజ, పూర్ణచంద్రరావు, విజయప్రసాద్‌లు పాల్గొన్నారు.

# గుట్టగూడెం గ్రామానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే మెచ్చా



*ములకలపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :* మండల పరిధిలోని గుట్టగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి ఆంజనేయ, దేవ ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమానికి అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ భవనం లేక ఇబ్బంది పడుతుండటంతో భవనం ఏర్పాటు చేయడం జరిగిందని, కొన్ని నెలల క్రితం ఆ అంగన్‌వాడీ భవనం ప్రారంభానికి వచ్చిన సమయంలో సీసీ రోడ్లు కావాలని కోరగా వాటిని మంజూరు చేశారు.పేద కుటుంబం ఇల్లు కట్టుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నరని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో స్పందించిన ఎమ్మెల్యే స్పందించి రూ.10వేలు సహాయం చేశారు. మరో సీసీ రోడ్డు అదగా త్వరలో ఆ రోడ్డు కూడా ఇస్తానని, ఏ సమస్య వచ్చినా మీకు, గ్రామానికి నేను అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఆయన పలు కుటుంబాలను పరామర్శించారు. అలాగే కంటివెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. అయితే గుట్టగూడెం ప్రతిష్ట కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్, ఎంపీటీసీ కొర్రి భద్రం, నగేష్, యూసఫ్‌లు ఉన్నారు. తొలుత ప్రతిష్టకు వచ్చిన ఎమ్మెల్యేకు పురోహితులు, గ్రామస్తులు వేదమంత్రాలతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

*ములకలపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :*



యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం పోలీసు నియామకాల్లో పెట్టిన అవకతవలను వెంటనే తొలగించి అర్హులైన వారికి పోలీసు ఉద్యోగాలు కల్పించాలని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కోరంపల్లి చెన్నారావు ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రన్నింగ్‌లో క్వాలిఫై అయిన వారందరినీ మెయిన్స్ పరీక్షకు అనుమతించాలని, హైకోర్టు తీర్పు ప్రకారం అర్హత కలిగిన అభ్యర్థులకు ఏడు మార్కులు కలపాలని, ఏడుమార్కులు కలపగా అర్హత సాధించిన వారిని మెయిన్స్‌కు అనుమతించాలని సంతకాల సేకరణలో కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, యూత్ నాయకులు ఎండి.జహీర్, గుంపుల రవితేజ, కుంజా వెంకట్, కుంజా వినోద్, బుగ్గారపు సత్యనారాయణ, సీనియర్ నాయకులు పాలకుర్తి రవి, చిడిపి భాను, గాదెగోని వెంకటేష్, పద్దం వేణు, సునీల్, పాలకుర్తి వర్షిత్, కరెం తదితరులు పాల్గొన్నారు.

## రామవరం కమ్యూనిటీ హాల్‌లో మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

*కొత్తగూడెం టౌన్, జనవరి 25 - ప్రభాతవార్త:*



రామవరం కమ్యూనిటీ హాల్‌లో పితాని రీజన్ మీట్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మొక్కలు నాటారు. ఇప్పటి వరకు దరిదాపు ఆరు లక్షల 65 మొక్కలు నాటి పంచినందుకు ఇంకా వివిధ రకాలైన సేవలకు ఘనంగా సన్మానించారు.ల యన్స్ క్లబ్ ఆఫ్ మిలినియం పితాని సత్యనారాయణ రెండవ వైస్ గవర్నర్ శివప్రసాద్, క్లబ్ సభ్యులు క్లబ్ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో తీగల మోహన్‌రావు, ప్రభాకర్‌రెడ్డి, సాతినేని సత్యనారాయణ, రాజయ్య, ఏబీ చారీ, పల్లపోతు శ్రీనివాస్, కొయ్యడ నగేష్, మొరిశెట్టి మోహన్‌రావు, ఆముదాల వెంకటనర్సయ్య, మోడెం మోహన్‌రావులు పాల్గొన్నారు.



## గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురికి కఠిన కారాగార శిక్ష

*కొత్తగూడెం లీగల్, జనవరి 25 - ప్రభాతవార్త:* గంజాయి కేసులో యువకులకు జైలుశిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్యాంశ్రీ బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... 2020 ఆగస్టు 8వ తేదీన భద్రాచలం టౌన్ ఎస్సై మహేష్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అందిన సమాచారం మేరకు ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద భద్రాచలం స్విఫ్ట్ కారు ఏపీ 24 ఎఫ్ 4444ను ఆపగా అనుమానాస్పదంగా ఉండగా, మారుతి స్విఫ్ట్ ఏపీ 24 ఎఫ్ 4444 కారును వెతుకకగా 10 కేజీల గంజాయి లభ్యమయ్యాయి. ఎస్సై మహేష్ ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ వినోద్ కేసు నమోదు చేశారు. అనంతరం వాటిని పంచనామా ద్వారా సీజ్ చేసి హైదరాబాద్ చింతల్ జీడిమెట్లకు చెందిన నాగి అజయ్‌సింగ్, జొన్నలగడ్డ మణిరత్నం, విశ్వనాథం నాగరాజు, రేలా సాయిగిరీష్‌లను కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తు అనంతరం భద్రాచలం టౌన్ ఇన్‌స్పెక్టర్ స్వామి చార్జిషీట్ కోర్టులో దాఖలు చేశారు. కోర్టులో ఐదుగురు సాక్షులను విచారించారు. వాదోపవాదాలు అనంతరం నలుగురికి 3 సంవత్సరాలు కఠినకారాగార శిక్షతో పాటు రూ.20 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమ్మరి రామారావు వాదించారు. లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, భద్రాచలం టౌన్ కోర్టు ఏఎస్సై గంజి శశిధర్‌లు సహకరించారు.

## కొత్త కలెక్టరేట్‌లో గణతంత్ర వేడుకలు

*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:* 74వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఐడీవోసీ కార్యాలయం నిర్వహించనున్నట్లు డీఆర్‌వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఐడీవోసీ ప్రాంగణంలో సరిగ్గా ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా పతాకావిష్కరణ ఉంటుందన్నారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఉదయం 9 గంటలకు ఐడీవోసీకి చేరుకోవాలని కోరారు. ఇందులో భాగంగా కలెక్టర్ అనుదీప్ ఏర్పాట్లను పరిశీలించారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*ములకలపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :*



జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ములకలపల్లి మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ వీరభద్రం ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు, యువత, గ్రామస్తులతో కలిసి ములకలపల్లి మండల కేంద్రంలో ఓటరు దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి ఓటర్లకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. 18 ఏళ్ల దాటిన యువతీ, యువకులు ఓటునమోదు చేసుకుని ఓటును వజ్రాయుధంగా మలుచుకోవాలన్నారు.అనంతరం ఓటర్లు, అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐతో పాటు హెచ్ఎం, బీఎల్‌వోలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

*సుజాతనగర్, జనవరి 25 - ప్రభాతవార్త:*



18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కును కలిగి ఉండాలని తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సుజాతనగర్ తహసీల్దార్ సునీల్ కుమార్‌రెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. ఓటు ద్వారా మనం మంచి నాయకుడిని ఎన్నుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా చూడాలని కోరారు. ఎస్సై పండుగ తిరుపతిరావు, సర్పంచ్ కృష్ణవేణి, ఎంపీపీ విజయలక్ష్మీ, ఎంపీడీవో వెంకటలక్ష్మీ, ఆర్ఐ కాంతారావు, హెచ్ఎం మెరుగు శ్రీనివాస్, రెవెన్యూ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలులో రిమోట్ కాటాతో మోసం

### -ములకలపల్లి పోలీసుస్టేషన్‌లో బాధిత రైతుల ఫిర్యాదు



*ములకలపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :* పత్తి కొనుగోలు విషయంలో రిమోట్ కాటాతో రైతులను మోసం చేసిన సంఘటనపై బాధిత గ్రామాల రైతులు బుధవారం ములకలపల్లి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని రాచన్నగూడెం పంచాయతీ పరిధిలోని మోటుగూడెం, పాతజిన్నెలగూడెం గ్రామాల రైతులు పర్సిక రమేష్, కీసరి ప్రసాద్, పాయం సురేష్, కుంజా ప్రభుకుమార్, మిడియం వీరాస్వామి, కుంజా కృష్ణ, మిడియం రాజు, మిడియం ఆదినారాయణ, కుంజా రాజేష్, కొర్సా వెంకటేష్, మిడియం గోపాలరావులు పత్తి కొనుగోళ్లలో మోసం జరిగిందని ఆరోపించారు. వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా గొర్ల వెంకటేశ్వర్లు, గొర్ల సత్యం, పులి వెంకి మరికొందరు కలిసి మా గ్రామాల్లో పత్తిని అశోక్ లైల్యాండ్ ట్రక్కు ఆటోల్లో వేసుకుని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. గత వారం రోజులుగా మా గ్రామాల రైతుల వద్ద పత్తిని కొనుగోలు చేస్తున్నారని, బుధవారం కంప్యూటర్ కాటాపై అనుమానం వచ్చి వారిని ప్రశ్నించడంతో పాటు జేబుల్లో వెతకగా రిమోట్ కంట్రోలర్ దొరికిందని, ఎందుకు మోసం చేస్తున్నారని ప్రశ్నిస్తున్న క్రమంలో మాకు సమాధానం చెప్పకుండా వీరు వచ్చిన వాహనాల్లో పారిపోయినట్లు ఆ ఫిర్యాదులో తెలిపినట్లు వివరించారు. ఈ 15 రోజుల్లో మా గ్రామాల్లో పత్తి అమ్మిన రైతులను విచారణ చేయగా సుమారు 100 క్వింటాళ్లు మోసం జరిగినట్లు తెలుస్తుందని అంటే సుమారు రూ.8లక్షల మోసం జరిగిందని గుర్తించి ఈ ఫిర్యాదు పోలీసుస్టేషన్‌లో ఇవ్వనున్నట్లు తెలిపారు. మాకు న్యాయం చేయాలని బాధిత గ్రామాల రైతులు కోరుతున్నారు.

## పాల్వంచ దేవాలయంలో ఘనంగా మాలధారణలు

**పాల్వంచ, జనవరి 25 - ప్రభాతవార్త:**



రాష్ట్రంలోనే పేరొందిన అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి దేవాలయంలో వచ్చేనెల 3,4,5 తేదీల్లో నిర్వహించనున్న స్వామివారి పునఃప్రతిష్ట మహోత్సవాలకు మాలధారణలు జరిగాయి. బుధవారం ఆలయ పూజారి బృందావనం నరసింహామూర్తి ఆధ్వర్యంలో దేవాలయంలో మాలధారణలు చేశారు. 11 రోజులు నియమ నిష్టలతో ఏకాగ్రతతో అయ్యప్ప భక్తులు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## 73వ బూటకపు గణతంత్ర దినాన్ని బహిష్కరించండి

**-మావోయిస్టు ఆజాద్ పేరిట లేఖ విడుదల**

**చర్ల, ప్రభాతవార్త :**

1950 జనవరి 26న భారత గణతంత్ర దినంగా చెబుతూ ప్రజలను భ్రమ పెడుతూ పాలక వర్గాలు సంబరాలు వ్యతిరేకంగానూ దోపిడీ ప్రయోజనాలకు అనుకూలంగా మార్చివేసి రాజ్యాంగమే నేటిక నాటిక అమలవుతుంది. ఈ రాజ్యాంగం దుర్వినియోగం అవుతుందంటే దాన్ని తగ్గలంబెట్టీ మొదటి వాడిని నేనే అవుతానన్న అంబేద్కర్ మాటలను మనం నిజం చేసి, అమలు కానీ రాజ్యాంగం అక్కర లేదనీ గట్టిగా నినదించండి అంటూ సీపీఐ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - తూర్పుగోదావరి డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. నూతన ప్రజాస్వామిక రాజ్యాంగ నిర్మాణానికై ధైర్యంగా పోరాడాల్సి న బాధ్యత యావత్తు భారత పీడిత ప్రజలపై ఉన్నది కేంద్రంలో నరేంద్రమోడీ రాష్ట్రంలో కేసీఆర్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి హిందూత్వ ఎజెండాను అమలు చేస్తూన్నాయని, రాజ్యాంగంలో హక్కులను ఉక్కు పాదాల కింద అణగదొక్కి సామ్రాజ్యవాదులకు లాభాలు పెంచే విధానాలను అమలు చేస్తున్నాయని, రాజ్యాంగంలోని హకుకల అమలుకై పరిరక్షణకై పీడిత సెక్షన్లు, జాతులు, విద్యార్థులు, మేధావులు, మహిళలు, యువజనులు పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు సంవత్సరాల తరబడి పోరాటం చేసిన పై మార్పులు జరిగినప్పటికీ ప్రజల బ్రతుకుల్లో ఎలాంటి మార్పులేదు అంతేకాక హక్కుల గురించి మాట్లాడిన మేధావులపై విద్యార్థుల అక్రమ కేసులు బనాయిస్తూ జైల్లో బంధిస్తున్నారని, డివిజన్ వ్యాప్తంగా ప్రజల నిత్య సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఓట్ల కోసం కోట్ల హామీలు ఇచ్చిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు నోరు విప్పటం లేదని తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా చేస్తున్న ప్రజా పోరాటాలను పాశవికంగా అణచివేస్తూ ప్రజల కనీస హక్కులను కూడా కాలరాచి వేస్తున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దోపిడి ప్రభుత్వాల, దొంగ రాజకీయాలకు కీలుబోమ్మగా ఉన్న రాజ్యాంగంపై ఆధారపడితే ప్రజల సమస్యలు తీరవని, మన సమస్యలకు పరిష్కారం చూపే నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై పోరాడండి అంటూ లేఖ ద్వారా పిలుపునిచ్చారు.

## కార్మికులపై ఉక్కుపాదం మోపుతున్న కాంట్రాక్టర్లు

**-ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తు ఊరుకోం**

**-అధికార పార్టీ నాయకుల జోక్యం మానుకోవాలి**

**-ఫిబ్రవరి 6వ తేదిన బిటిపిఎస్ కార్మికులు సమ్మెకు సిద్ధం**

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య**

**మణుగూరు రూరల్,జనవరి 25 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి అనుబంధ ప్రైవేట్ కంపెనీలలో పని చేస్తున్న కార్మికులకు (బొగ్గు ముఠా,లారీ లోడింగ్,పట్టా కట్టె )అసంఘటిత కార్మికలకు ఏ విధమైన అగ్రిమెంట్ లేకుండా శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా సంబంధిత కాంట్రాక్టులు బెదిరంపులకు గురిచేస్తూ..వారిపై ఉక్కుపాదం మోపుతున్నారని ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తు ఊరుకునేది లేదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య హెచ్చరించారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. అసంఘటిత




రంగం ఓబి ఎక్స్ ఫ్లో జివ్ కార్మికులు,గ్లోబల్,భద్రాద్రి పవర్ప్లాంట్ పని చేస్తున్న భూ నిర్వాసిత గిరిజన కార్మికులకు అగ్రిమెంట్ కూడా చేయకుండా కార్మికులపై కాంట్రాక్టర్ తీవ్ర వత్తిడి చేస్తున్నారన్నారు. అదేవిధంగా బిటిపిఎస్కు బొగ్గు సరఫరా చేసే కాంట్రాక్టర్లు కార్మికులను భయబ్రాంతులకు గురిచేస్తూ.. పనులు చేయించుకుంటున్నారని ఎవరైనా ఇదేంటి అని ప్రశ్నిస్తే.. ఎమ్మెల్యే మనుషులమంటూ బెదిరిస్తున్నారని కార్మికులు తమకు గోడుతెలిపారన్నారు. ఎక్స్ ఫ్లో జివ్లో పని చేస్తున్న కార్మికులు గత 30 సంవత్సరాల నుండి భూములు కోల్పోయిన గిరిజన కార్మికులను కనీసం అగ్రిమెంట్ చేయకుండా, జీతాలు పెంచకుండా బెదిరింపులకు పూనుకొని పనులు చేయించుకోవడం దారుణమన్నారు. గతంలో మూడుసార్లు యాజమాన్యానికి సమ్మె నోటీలు ఇవ్వడం జరిగిందని దానిని పోలీసులు అడ్డుకున్నారన్నారు. రెండు రోజుల నుండి ఎక్స్ ఫ్లో జివ్స్ కార్మికులు సమ్మెలో ఉన్నారన్నారు. బిటిపిఎస్ కాంట్రాక్టర్: బొగ్గు ముఠా, గుమస్తాలతో పోయిన ఏడాది అగ్రిమెంట్ చేసుకోవాల్సి ఉండగా అధికార పార్టీ నాయకుల జోక్యం,బ్లాక్మెయిలింగ్ చేయడంతో బిటిపిఎస్లో రూ.350 నడిచే లారీ లోడింగ్,పట్టా కట్టడం పనులను పోలీసుల సహాయంతో బెదిరించి, పనులు చేయకపోతే కేసులు పెడతామని అగ్రిమెంట్ లేకుండా వారి ఖాతాలో రూ.75 జమ చేయడం జరుగుతుందన్నారు. భూములు కోల్పోయి,ఊళ్ళకు ఊళ్ళుపోయి, బొగ్గుతో వచ్చే కాలుష్యంతో ఆరోగ్యాలు చేడిపోతూ..జీవనోపాధి కోల్పోయి..పని కోసం వెళితే కాంట్రాక్టర్లు బానిసలుగా చూస్తున్నారన్నారు. ఈ కాంట్రాక్టర్లకు కొంతమంది వత్తాసు పలుకుతూ దళారులుగా మారుతున్నార న్నారు. సింగరేణి,పోలీస్,పవర్ప్లాంట్,లేబర్ సంబంధిత అధికారులకు కార్మికుల సమస్యలను,భాదలను తెలిపిన ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రేగాకాంతారావు దృష్టిసారించాలని లేని పక్షంలో కలిసి వచ్చే సంఘాలతోటి వచ్చే నెల 6వ తేదిన బిటిపిఎస్ కార్మికులు సమ్మె చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి,లక్ష్మీనారాయణ, ఎస్కె సర్వర్,అక్కి నరసింహరావు,సోంది కుటుంబరావు,కార్మికుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తి సుదర్శన్

**-అంచలు అంచలుగా ఎదిగి ఈ స్థాయికి**

**-ఎందరికో సేవలు అందించారు**

**-ఆయన సేవలను కొనియాడిన ప్రముఖులు**

**చర్ల, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద కుటుంబంలో గూడురు రామరావు దంపతులకి పుట్టిన సుదర్శన్ చిన్నతనం నుంచే ఎన్నో ఇబ్బందులు పడి డాక్టర్ వృత్తిని చేపట్టి మన్యం ప్రాంతానికి ఆయన, సతీమణి జయభారతి చేసిన సేవలు మరువలేనివని పలువురు పట్టణ ప్రముఖులు, పలువురు వక్తలు కొనియాడారు. చర్లలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో బుధవారం సుదర్శన్ దంపతులకి చర్ల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కరం నిర్వహించారు. ఇటీవల ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటీ కోసం ఆయన చేసిన సేవలకు గాను రాష్ట్ర గవర్నర్ తమిళిసైతో ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ



సమ్మేళనంలో పలువురు పాల్గొని ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతంలో వైధ్య వృత్తి అంతంతా మాత్రమే ఉన్న క్రమంలో తాము పుట్టిన ప్రాంతానికి సేవలు అందించలనే లక్ష్యంతో ఎన్నో ఒడుదుడుకులని ఎదుర్కొని భద్రాచలం ప్రాంతంలో సతీసమేతంగా వైద్య వృత్తిని ప్రారంభించి ఈ ప్రాంత ప్రజనికానికి గిరిజనులకు ఎంతో సేవలు అందించడం అభినందనియనం, అందులో పద్మశాలీల కుటుంబంలో పుట్టి సేవలు చేయుట ఆ సంఘనికే గౌరకారణమని సంఘం పేద్దలు సేశెట్టి సాంబశివరావు, వలస కాశీనాధం, చింత నాగబాబు, దొడ్డి తాతరావు, దొడ్డి రమణరావు, రవీంద్ర క్లాత్ స్టోర్స్ ఇలా ప్రముఖులు ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సుదర్శన్ దంపతులు మాట్లాడుతూ.. మేము చేపట్టిన వైద్యం వృత్తికి ఎంత న్యాయం చేసామని ఏజెన్సీ ప్రజా నికానికి సేవలు చేయడంలో ఎప్పుడు ముందు ఉంటామని అన్నారు. అనంతరం చర్ల మండల పద్మశాలీల సంఘన్ని ఎన్నుకున్నారు. పద్మశాలీ సంఘం మండల అధ్యక్షులుగా ఈర్ని కృష్ణమోహన్, సెక్రటరీగా దొడ్డి రమణరావు, ఉపాధ్యక్షులుగా చింత నాగబాబు, గౌరవధ్యక్షులుగా సేశెట్టి సాంబయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీల సంఘం పెద్దలు ధనికొండ శ్రీనివాసరావు, ధనికొండ చిన్నారి, దొడ్డి తాతారావు, ఉపసర్పంచ్ తిరుపురపు శివ, ఇరిసెవడ్ల రాము, బొజ్జా తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరం



**ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్**

**కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**

ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరం ఎంతైనా ఉందని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్ అన్నారు. ఎప్పుడూ ఒకరిపై ఆధారపడకుండా అత్యవసర పరిస్థితుల్లో తమని తాము కాపాడకునేందుకు మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. బుధవారం పాఠశాలలో బాలికలకు కరాటేపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆడిపిల్లల స్వీయ రక్షణ కొరకై ఏర్పాటు చేయబడిన సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ అడపిల్లలు తమ ఆత్మరక్షణ కొరకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తప్పక పొందాల్సి న అవసరం కూడా నుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్స్ పెక్టర్ భూక్యా శ్రీను, ఉపాధ్యాయులు సీతారామిరెడ్డి, కృష్ణానాయక్, విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# మనోహరంగా భద్రాద్రి రామయ్య వాగ్గేయకారోత్సవాలు

**-తరలివచ్చిన సంగీత,**

**వాయిద్య కళాకారులు**

**-రామదాసు కీర్తనలతో**

**మారుమ్రోగిన భద్రాద్రి**

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :

రామా ... శ్రీరామ ... కోదండరామ ... ఎంతో రుచిరా ... ఎంతోరూచిరా శ్రీరామ ఓ రామ ...శ్రీరామ ... శ్రీరామ నీనామమెంతోరుచిరా .. ఎంతో రుచి ఎంతో రుచి ఎంతో రుచిరా అంటూ భక్తి పాటలతో భద్రగిరి మారుమ్రోగింది. పలువురు సంగీత విధ్వాంసులు భద్రాద్రి రామునికి స్వరనీరాజనం అర్పించగా .. భక్తరామదాసు 390వ జయంతి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా





నిర్వహించారు. పరమభక్తుడు ... వాగ్గేయకారుడు ... దాశరథి శతకర్త ... భద్రాద్రి ఆలయాన్ని నిర్మించిన నిర్మాత భక్తరామదాసు జయంతి ఉత్సవాలపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం ...







**తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకు**

ప్రక్కతోడుగా భగవతుడు మనచక్రధారియై చెంతనెయుండగ ॥ 2 ॥ అంటూ భద్రాద్రి రామున్ని భక్తితో కొలిచి భగవత్ సాక్షాత్కారంతో మోక్షాన్ని పొందిన పరమభక్తుడు. దశరథి శతకర్త. భద్రాద్రి ఆలయాన్ని నిర్మించిన నిర్మాత, ప్రముఖ వాగ్గేయకారుడు భక్తరామదాసుగా కీర్తిగడించిన కంచెర్ల గోపన్న 390 వ జయంతి ఉత్సవాలు దేవస్థా నం ప్రాంగణంలోని చిత్రకూట మండపం నందు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.

**-వాగ్గేయకారోత్సవం జరిగిన తీరు**

హరిదాసుల నగరసంకీర్తన .. రామభక్తుల గిరిప్రదక్షిణ .. మంగళవాయిద్యాలు .. మేళతాళాలు .. రామనామ జయ జయ ధ్వనుల మధ్యన భక్తరామదాసు 390 వ జయంతి ఉత్సవాన్ని భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత భక్తరామదాసు చిత్రపటాన్ని మేళతాళా లు, వేదపండి తుల మంత్రోచ్చరణాల నడుమ ఆలయ అర్చక బృందం పావన గౌతమీ నదీతీరానికి (గోదావరి) ఊరేగింపుగా తీసుకువెళ్ళి ప్రత్యేకపూ జలు నిర్వహిం చారు. అనంతరం నదీ జలాలను తీసుకువచ్చి భద్రాద్రి దేవస్థాన ఉత్తరద్వారం వద్ద గల రామదాసు విగ్రహానికి అభిషేకించి పూలమాలలు వేశారు. అనంతరం శ్రీరామనామస్మరణలో, కీర్తనలు ఆలపిస్తూ ఆలయం చుట్టూ భక్తిభావంతో గిరిప్రదక్షణ చేశారు. అనంతరం ప్రధాన ఆలయం నందు గల ధ్వజస్థంభం ఎదురుగా ఉన్న భక్తరామదాసు విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యం సమర్పించి హారతిని ఇచ్చారు. అటు భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఉత్సవమూర్తులను మేళతాళాల నడుమ పల్లకీపై తీసుకుని చిత్రకూట మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఆశీనులు చేశారు. ఆశీనులు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హరిదాసులు కీర్తనలు ఆలపించగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు వారి పాటలతో ఆ ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. వైకుంఠ రామునిపై పరమభక్తుడు రామదాసు భక్తితో రచించిన ఆణిముత్యాలు లాంటి 9 కీర్తనలను ఆలపిస్తూ రామదాసు 390వ జయంతి ప్రయుక్త వాగ్గేయకారోత్సవాలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంగీత విధ్వాంసుల గీతాలతో చిత్రకూటమండపం స్వరార్చనతో మారుమ్రోగిపోయింది.



# జంతు సంక్షేమ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర జంతు సంక్షేమ సంస్థ మరియు పశువైద్య, పశుసంవర్ధక శాఖ, ప్రాంతీయ పశువైద్యశాల భద్రాచలం వారి సౌజన్యంతో జంతు సంక్షేమ పక్షోత్సవాలు నిర్వహణలోభాగంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు వ్యాసచరన పోటీలు, వకృత్వ పోటీలు, సంతు సంక్షేమం, పర్యావరణ సంరక్షణ అంశాలపై అవగాహన కొరకు 8,9,10వ తరగతుల విద్యార్థినిలతో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వ్యాచరనలో ప్రథమ బహుమతి ఎన్.హర్షిత, ద్వితీయ బహుమతి లక్ష్మీశరణ్య, తృతీయ బహుమతి ఆర్.లిఖితలు గెలుచుకోగా వకృత్వ పోటీలలో ప్రథమ బహుమతి అభినయశ్రీ, ద్వితీయ బహుమతి సత్యశ్రీ, తృతీయ బహుమతి బి.భవ్యశ్రీ విద్యార్థినులు




బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా జంతు సంక్షేమ సంస్థ సభ్యుడు ఎలిపి ఉదయ్‌కుమార్, డా.ఎం.రవీంద్రనాథ్‌ఠాగూర్, ప్రాంతీయ పశువైద్యశాల, భద్రాచలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.పద్మజ, ఉపాధ్యాయ సిబ్బంది కలిసి నిర్వహించారు. ఈ బహుమతులను నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహూకరిస్తామని తెలిపారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# గంజాయి కేసులో నలుగురికి జైలు శిక్ష

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::

2020వ సంవత్సరంలో గంజాయి తరలిస్తున్న హైద్రాబాద్ జీడిమెట్లకు చెందిన నలుగురు యువకులకు భద్రాచలంలో పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ విషయమై బుధవారం కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా స్పెషన్స్ జడ్జీ (స్పెషల్‌జడ్జి ఫర్ ఎన్.డీ.పీ.ఎస్ యాక్ట్) ఎం.శ్యాంశ్రీ, తీర్పు వెల్లడించారు. కోర్టులో ఐదురుగు సాక్షులను విచారించగా వాదోపవాదాలు అనంతరం నలుగురికి 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.20వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

# తహసీల్దార్‌కు అంబేద్కర్ చిత్రపట అందజేత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల కేంద్రమైన బూర్గంపహాడ్ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం గ్రూప్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భగవాన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసిన సాయి కిషన్ బ్లడ్ అడుగుజాడల్లో ఆయన ఆలోచన విధానంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, సాయి కిషన్ బ్లడ్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు గజ్జల విజయ్, మోత్కూరు సాయికిరణ్, బర్ల సాయి కృష్ణ, పుట్టి సాయికిరణ్, కోటేశ్వరరావు, పుట్టి సాయి, దినేష్, షేక్ లాల్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్ఎస్ ఆధ్వర్యంలో వితంతువులకు దుస్తులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గేస్ మినిస్ట్రీ (జీఎస్ఎస్ సంస్థ) ఖమ్మం ఆధ్వర్యంలో మండల పరిధిలోని పేద వితంతువులకు చీరలు, బియ్యం పంపిణీ చేశారు. మండల పరిధిలోని ములకపాడు, ఆర్లగూడెం, దబ్బనూతుల, చిన్నబండిరేవు తదితర గ్రామాలలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు తుంపల్లి యేసురాజు, సైదులు, జయరాజు, అబ్రహం ఆధ్వర్యంలో సుమారు 300ల మంది పేద వితంతువులకు చీరలు, బియ్యాన్ని పంపిణీ చేశారు. నిరుపేదలకు గ్రేస్ మినిస్ట్రీ సంస్థ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలిపారు.




## మణుగూరులో సరికొత్త మోడల్ కార్లు ఆవిష్కరణ

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి25:



మణుగూరు పట్టణంలో ప్రముఖ కార్ల కంపెనీ హ్యుందాయ్ మోటార్ ఇండియా వారి సరి కొత్త వర్షన్ కార్లను బుధవారం పోరూం నందు ఎస్‌బిఐ మణుగూరు బ్రాంచి మేనేజర్ భూక్య రాములు, ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, ప్రముఖ వైద్యులు బుడగం రామకృష్ణలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా హ్యాచ్ బ్యాక్ వాహనాల్లో పెరుగుతున్న ఆధరణ దృష్టిలో పెట్టుకుని ఈ సరికొత్త మోడల్ గ్రాండ్ ఐ10 నియోస్, హ్యుందాయ్ ఔరా కార్లను హ్యుందాయ్ మోటార్ ఇండియా వారు భారతదేశ మార్కెట్‌లోకి ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మణుగూరు,ప్రభాతవార్త, జనవరి25:



మణుగూరు పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్, ఫైలట్ కాలనీ ప్రాంతాలకు చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. మున్నూరు భాగ్యలక్ష్మీ రూ.20 వేలు, జక్కుల సౌజన్య రూ.22వేలు, చిన్నాల వెంకటమ్మ రూ.60వేలు, వెన్నం శివకుమారి రూ.18వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసినట్లు జడ్పీటీసీ పోశం నర్సింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఎడ్ల శ్రీను, బాబ్ జానీ, ముద్దంగుల కృష్ణ, నూకారపు రమేష్, గుర్రం సృజన్, జక్కం రంజిత్, తాళ్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

అశ్వాపురం,జనవరి25,ప్రభాతవార్త.



జాతీయ ఓటరు దినోత్సవాన్ని బుధవారం మండలం కేంద్రంలో తహశీల్దార్ వి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమానికి హాజరైన ప్రజలచే,భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రజాస్వామ్య సాంప్రదాయాలను,స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత,ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని మతం,జాతి,కులం,వర్గం,భాష ఎలాంటి వత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో ఓటు వేస్తామని తహశీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వందలాది మంది యువకులు పాల్గొన్నారు.

## 13సీసీ రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వవిప్ రేగా

అశ్వాపురం,జనవరి25,ప్రభాతవార్త.



మండలంలోని గొల్లగూడెం, సీతారామపురం, మల్లెలమడుగు,రామచంద్రాపురం గ్రామాలలో 70లక్షల రూపాయలతో నిర్మించిన 13సీసీరోడ్లను బుధవారం ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో అనతికాలంలోనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించి దేశంలోనే అగ్రస్థానంలో వుండన్నారు.ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల సౌకర్యాలు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడేవారని,ఇప్పుడు అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగు పడిందన్నారు.పల్లెప్రగతి,పట్టణ ప్రగతి కార్యక్రమాలతో పల్లెల,పట్టణాల రూపురేఖలు మారుతున్నాయని,క్రీడాప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో యువకులు ఎంతో ఉత్సాహంగా ఆటల్లో నిమగ్నమయ్యారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, గొల్లగూడెం ,సీతారామపురం, మల్లెలమడుగు,రామచంద్రాపురం సర్పంచులు తాటి సుజాత,చాపా ఉమాదేవి,కోడి క్రిష్ణవేణి, కాకా అశోక్,జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిదులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రంలో గర్భిణీకి సీమంతం

అశ్వాపురం,జనవరి25,ప్రభాతవార్త.



మండలపరిధిలోని తుమ్మల చెరువు పంచాయితీలోని రామవరం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణీ మహిళకు అంగన్‌వాడీ టీచర్లు ఘనంగా సీమంతం నిర్వహించారు. సీమంతం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించడంతో గ్రామస్తులు,మహిళలు అధికసంఖ్యలో హాజరయ్యారు. తుమ్మలచెరువు సర్పంచ్ బండ్ల సంధ్యారాణి,ఏఎన్ఎం లక్ష్మీకుమారి,స్థానిక అంగన్‌వాడీ టీచర్ గొగ్గల సుశీల,ఆశావర్కర్ గుమ్మడి క్రిష్ణవేణి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార సాధనలో కాంగ్రెస్‌పార్టీ రెడీ

పాల్వంచ, జనవరి 25 - ప్రభాతవార్త:



ప్రజల సమస్యల పరిష్కార సాధనలో ఎంతటి వారితోనైనా పోరాటానికి కాంగ్రెస్ పార్టీ రెడీగా ఉందని జిల్లా మహిళ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. మండలంలోని ఉల్వనూరు పంచాయతీ నరసింహాసాగర్ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గెలిచిన నాయకులు గ్రామాన్ని దత్తత తీసుకుంటామని ఏ సమస్య ఉన్నా కూడా మేమున్నామంటూ ఓట్లు దండుకొని గ్రామాన్ని గ్రామ ప్రజలను అగాధంలో పడేశారని, ప్రజా సంక్షేమానికి గాలికొదిలేశారని అన్నారు. వజ్జా పద్మ, కొమరం రత్నకుమారి, కళ్లెం పాపమ్మ, ఉప సర్పంచ్ నరేష్, శ్రీలక్ష్మిలు పాల్గొన్నారు.

## సమాజంలో అందరి మన్ననలు పొందిన ఉపాధ్యాయుడు తిప్పారెడ్డి

అశ్వాపురం,జనవరి25,ప్రభాతవార్త.

సమాజంలో అందరి మన్ననలు పొందిన అరుదైన ఉపాధ్యాయుడు తిప్పారెడ్డి నారాయణరెడ్డిసార్ అని ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు.1963లోనే ఉపాధ్యాయ వృత్తి చేపట్టి అశ్వాపురం,మణుగూరు,పినపాక,దుమ్ముగూడెం మండలాలలో వేలాదిమందికి విద్యాబుద్ధులు నేర్పిన తిప్పారెడ్డి మరణం పాఠకులకు విదితమే.బుధవారం మొండికుంటలోని కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సంతాపసభకు వందలాదిమంది ఉపాధ్యాయులు,ఆయన శిష్యులు,ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ పిన్నవయసులోనే ప్రభుత్వ ఉపాధ్యాయుడి వృత్తిచేపట్టి,అప్పట్లో ఏకోపాధ్యాయుడిగా అనేక పాఠశాలల్లో పనిచేసి,కనీసవసతులు లేని పాఠశాలల్లో గ్రామస్తులను చైతన్యపరచి పాఠశాలల రూపు,రేఖలు మార్చి,మొక్కవోని దీక్షతో ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన మేధావని కొనియాడారు.మృతుని పెద్దకుమారుడు రాంరెడ్డి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ అమెరికాలో స్థిరపడగా,చిన్నకుమారుడు విజయ భాస్కర్‌రెడ్డి వార్త దినపత్రిక ఆరంభంలో మణుగూరు విలేకరిగా పనిచేస్తూనే శ్రీవిద్య విద్యాసంస్థలు నడిపించారు.ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో విద్యాసంస్థలు నడిపిస్తున్నారు.



# ఓటు వజ్రాయుధం

**-జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీలో వక్తలు**

**-మణుగూరులో మానవహారం**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి25:



మణుగూరు మండల కేంద్రంలో విద్యార్థులు, అధికారుల ఆధ్వర్యంలో బుధవారం 13వ జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజల చేతిలో ఓటు వజ్రాయుధం అని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఓటు వేసేందుకు యువతను ప్రోత్సహించేందుకు జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటారన్నారు. యువత ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడమే కాకుండా ఓటు హక్కు ప్రాథమిక హక్కు అనే అంశంపై దృష్టి సారిస్తుందన్నారు. ముఖ్యమంగా కొత్త ఓటరును ప్రోత్సహించడం, నమోదు వంటి కార్యక్రమాలు పెంచడం జరుగుతుందన్నారు. తొలుత మణుగూరు పట్టణంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు, మణుగూరు సీఐ ముత్యం రమేష్, ఎంఈవో వీరస్వామి, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణా తరగతులను ప్రారంభించిన జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి సేవా సమితి, ఇల్లెందు ఏరియా ఆధ్వర్యంలో పోలీస్ విభాగం ఉద్యోగాల నియామక తుది పరీక్ష ఉచిత శిక్షణా తరగతును ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా మొత్తం 120 మంది దేహదారుఢ్య శిక్షణకు దరఖాస్తు చేసుకోగా క్రమం తప్పకుండా 100 మంది హాజరయ్యారని, వారిలో 86 మంది తుది రాత పరీక్షకు ఎంపిక అయ్యారని తెలిపారు. ఇప్పుడు తుది రాత పరీక్షకు కష్టపడి చదివితే తమ లక్ష్యాన్ని చేరుకుంటారని వివరించారు. ఏకాగ్రతతో శ్రమిస్తే రాత పరీక్షలో తప్పక విజయం సాధించవచ్చన్నారు. రాత పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా కావాల్సిన అన్ని సదుపాయాలను కల్పించుటకు యాజమాన్యం సిద్ధంగా ఉందని తెలిపారు. వారికి తుది రాత పరీక్ష కొరకు శిక్షణ ఇచ్చేందుకు సింగరేణి సంస్థ, ఇల్లెందు ఏరియా వారు ముమ్మరంగా ఏర్పాట్లను చేసిందని తెలిపారు. అభ్యర్థులకు బోధించేందుకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించడం జరిగిందని, ఇట్టి అవకాశాన్ని అభ్యర్థులందరూ సద్వినియోగం చేసుకొని తమ తల్లిదండ్రులకు, దేశానికి సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించవచ్చని తెలిపారు. తదుపరి దేహదారుఢ్య శిక్షణ తరగతులకు శిక్షకుడిగా సేవలు అందించినటువంటి జెనులవుద్దీన్ సీనియర్ సెక్యూరిటీ గార్డును జీఎం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఇతర అధికారులు, ఇన్‌ఛార్జి హెచ్ఎం బొద్దుల శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీల నిర్వహణ

**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఆజాది కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 99వ వారం అంశం సింగరేణి పాఠశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికల యొక్క లోగోను ఓటర్ల యొక్క లక్ష్యాలను తమ చిత్రలేఖనం ద్వారా తెలియపరచాలని తెలిపారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల బూత్ లెవల్ ఆఫీసర్లు సుజాత, కృష్ణవేణి, సుశీలలు పాల్గొని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ ఓటు యొక్క విలువని పవిత్రంగా గౌరవించి ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారుల




సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ రామచంద్ర, సీనియర్ పర్సనల్ అధికారి జి.శ్రీహరి, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు బొద్దుల శ్రీనివాసరావు, పీపీ నర్సమ్మ, పి.సురేష్‌బాబు, పద్మావతి, ధనలక్ష్మి, ఎస్.సుధాకర్, లక్ష్మినారాయణ, ఎ.శ్రీనివాసరావు, వీరభద్రం, ఉషా, సతీష్ పాల్గొన్నారు.

# స్టేషన్‌బస్తీలో ఓటర్ల దినోత్సవం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణం 20వ వార్డులోని స్టేషన్‌బస్తీ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. 84,85 పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రంగులతో ముగ్గులు వేశారు. కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, 21వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరితలు మాట్లాడుతూ 18



సంవత్సరాలు నిండిన యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేయించుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ కులమత జాతి వర్గ విభేదాలు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొండపల్లి కోటయ్య, సూర్యనారాయణ, కోటేశ్వరరావు, యూపీఎస్ హెచ్ఎం బుచ్చయ్య, అంగన్వాడి టీచర్లు ఉమాదేవి, శారద, సూర్యనాగ, సునీత, సుజాతలు పాల్గొన్నారు.



**ఓటర్ల దినోత్సవ ర్యాలీ**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఇల్లెందు పట్టణంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటు యొక్క ప్రాధాన్యతపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణవేణి, ఇల్లెందు సీఐ బానోత్ రాజు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఓటర్ల దినోత్సవం

**టేకులపల్లి, ప్రభాతవార్త:** జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఘనంగా ఓటర్ల దినోత్సవంను నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో తహశీల్దార్ కార్యాలయంన నుండి బోట్ ఎక్స్‌రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె.వి శ్రీనివాసరావు ఓటు హక్కు వినియోగం పై ప్రతిజ్ఞ చేయించారు. ఆనంతరం మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పని సరిగా ఓటు హక్కును నమోదు చేయించు కోవాలని,బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడానికి ప్రతి ఒక్కరూ



ఓటు హక్కును వినియోగించుకోవాలని విద్యార్థిని,విద్యార్థులకు పిలుపు నిచ్చారు.ఎ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు ప్రజా స్వామ్యము పైన ఓటుహక్కు పైన అవగాహన కల్పించాల్సిన భాద్య విద్యార్థులు, ఉపాధ్యాయులపై, అధ్యాపకులపై ఉందని అన్నారు.ఆనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో సర్పంచ్ బోడ సరిత, మండల విద్యాశాఖ అధికారి రాంసింగ్, యంపీడీవో బాలరాజు,సీఐ ఇంద్రాసేనరెడ్డి, యంపీవో గాంధీ,పాఠశాల ఉపాధ్యాయులు, బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదూరి ప్రసాద్‌కు ఆర్థిక చేయూత

**కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:** పండితాపురం గ్రామంలో ఇటీవల పితృవియోగం చెందిన ఆదూరి ప్రసాద్‌ను బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య ఆధ్వర్యంలో మండల కమిటీ ప్రతినిధులు బుధవారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయనకు ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని కల్పించారు.




## నవీన్ మరణం బాధించింది



**టేకులపల్లి,ప్రభాతవార్త:** ఈ నెల 17న ఆత్మహత్య చేసుకున్న మూడు నవీన్ మరణం తమను ఎంతో బాధించిందని ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ అన్నారు. బుధవారం టేకులపల్లి మూడు తండాలోని నవిన్ కుటుంబాన్ని ఆమే పరామర్శించారు. యువకుల్లో మంచి పేరున్న నవిన్ ఇలా అత్మహత్యచేసుకోవడం బాధకరమని నవిన్ మరణ వార్త నుండి తెరుకొని కుటుంబానికి అండగా ఉండాలని నవిన్‌తండ్రి బిచ్చు నాయక్‌కు ఆమే ధైర్యంను ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట టేకులపల్లి సర్పంచ్ బోడ సరిత,ముత్యాలంపాడు ఎక్స్‌రోడ్ సర్పంచ్ మాలోత్ సురేందర్‌నాయక్,ఎంపీటీసీ జాలాది అప్పారావు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు బానోత్ రామనాయక్, కిషన్‌నాయక్, బానోత్ రవినాయక్, గుగులోత్ కృష్ణ, బానోత్ నాగేందర్ తదితరులు ఉన్నారు.

## నిధులు మింగేస్తున్నారు

**టేకులపల్లి, ప్రభాతవార్త:** పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులను సర్పంచ్,ఉపసర్పంచులు మింగేస్తున్నారని పంచాయతీ, ప్రభుత్వ నిధులను కాపాడాలని బేతంపూడి పంచాయతీ వార్డు సభ్యులు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌ను వినతిపత్రం ఇచ్చి వేడుకున్నారు.పంచాయతీలో మూడెళ్లుగా పాలక వర్గ సమావేశం నిర్వహించకుండానే రికార్డులలో నిర్వహించినట్లు రాస్తూ వార్డు సభ్యుల అనుమతి లేకుండా పాలక వర్గ తీర్మానం లేకుండానే పంచాయతీ నిధులను సర్పంచ్, ఉపసర్పంచ్,కార్యదర్శి కలిసి నిధులను బ్యాంకుల నుండి డ్రాచేస్తూ మింగేస్తున్నారని ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు మరచి వారు అందిన కాడికి నొక్కేస్తున్నారని సభ్యులు ఆరోపించారు. ఇకనైన కలెక్టర్ స్పందించి నిధులు బోక్కేస్తున్నా వారిపై చర్యలు తీసుకువాలని , ప్రభుత్వ నిధులను కాపాడాలని వేడుకున్నారు.

## ఉత్తమ అధికారిగా అజ్మీర పార్వతి

**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని బోమ్మనపల్లి లో జూనియర్ వెటర్నరీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అజ్మీర పార్వతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ పశుసంవర్ధకశాఖ ఉత్తమ అధికారిగా గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ప్రసంస పత్రం తీసుకోనున్నట్లు ఆమే తెలిపారు.



## కంటి వెలుగు కార్యక్రమం పరిశీలన

**టేకులపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని సులానగర్, ప్రెగళ్లపాడు గ్రామ పంచాయతీలలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాని జిల్లా కంటి వెలుగు క్వాలిటీ కంట్రోల్ అధికారిణి డాక్టర్ హిమబిందు ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే 18 సంవత్సరాలు దాటిని వారందరూ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. అవసరమైన వారందరికి కళ్లద్దాలు , మందులు అందజేస్తాని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక మండల వైద్యాధికారి దినేష్, కంటి వెలుగు వైద్యాధికారి శ్రావణి, పావని, సనత్‌కుమార్, ఫాతిమ, సతీష్, పోరండ్ల శ్రీనివాస్, వీసం శకుంతల, కార్యదర్శులు లక్ష్మినారాయణ, పవిత్ర, ఏఎన్ఎంలు లలిత, కళావతి, అనసూయ, అశవర్కర్లు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ ఓటర్‌ల దినోత్సవం

## దమ్మపేటలో అవగాహన ర్యాలీ

*దమ్మపేట, జనవరి 25 ప్రభాతవార్త:*

జాతీయ ఓటర్‌ల దినోత్సవాన్ని మండల కేంద్రం దమ్మపేటలో బుధవారం ఘనంగా





నిర్వహించారు. స్థానిక రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి ఓటుహక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అదే విధంగా ఓటుహక్కుకు సంబంధించిన ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, వెటర్నరీ వైద్యులు రమేష్‌బాబు, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది:ఎమ్మెల్యే

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, అలాంటి ఓటుహక్కును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ చల్లా ప్రసాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రం అశ్వారావుపేటలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పలువురు ఉత్సాహంగా





పాల్గొన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుతో పాటు పలువురు ఓటుహక్కు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిడిఓ విద్యాధర్‌రావు, ఎంఇఓ కృష్ణయ్య, డిటి సుచరిత రెవెన్యూ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, బిఎల్ఓలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్‌రెడ్డి, సత్యవరపు సంపూర్ణ, యుఎస్ ప్రకాషరావు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు సత్వర పూర్తికి అవసరమైన నిధులను కేటాయించాలి

*కామేపల్లి, ప్రభాతవార్త :*

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 4లక్షల ఎకరాలకు సాగునీరు అందించటంతో పాటు రెండున్నర లక్షల ఎకరాల సాగర్ ఆయకట్టు స్థిరీకరించే సీతారామ ప్రాజెక్టు పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం సరిపడా నిధులు 2023-24రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం కామేపల్లి మండలం జాస్తిపల్లిలో వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన కామేపల్లి, కారేపల్లి, ఏన్కూరు మండలాల రైతు సంఘం విస్తృత సమావేశంలో బొంతు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... 2005 డిసెంబర్ 31న ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి శంఖుస్థాపన చేసి ప్రాజెక్టు పూర్తి చేయలేదని తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ సీతారామ ప్రాజెక్టుగా పేరు మార్చి 8సంవత్సరాలైనా ప్రాజెక్టు పూర్తి కాకపోవడం వల్ల వర్షాల ఆధారంగా సగం మండలాలలో పంట పండించే పరిస్థితి లేదని, రైతులకు విద్యుత్ మోటర్ల ద్వారా నీటి వినియోగంతో అధిక భారం అవుతుందని సత్వరమే వచ్చే బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు 3సంవత్సరాల క్రితం పరిహారం ప్రకటించి రైతులకు పరిహారం నేటికి





అందించలేదని ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. 2018 ఎన్నికలు సందర్భంగా రైతులకు రుణమాఫీ రూ.లక్ష వరకు చేస్తామని వాగ్దానం చేసి నేటికి రుణమాఫీ డబ్బులు రైతుల ఎకౌంటుకు జమ చేయలేదన్నారు. వెంటనే బడ్జెట్‌లో రుణమాఫీ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో గత 2సీజన్‌లో లక్షల ఎకరాల విస్తీర్ణంలో మిర్చి పంట తామర వైరస్, తెగుళ్ళు సోకి మిర్చి పంట పూర్తిగా నాశనం అయిందని మార్చి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రైవేట్ పరం చేయడం ద్వారా మరీంత రైతులపై భారం వేసేందుకు ప్రయత్నం చేస్తుందని విద్యుత్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా రైతులు ఉద్యమించాలని కోరారు. ఢిల్లీ రైతు ఉద్యమం విరమణ సందర్భంగా రైతులకు నరేంద్రమోడీ ప్రభుత్వం వ్రాత పూర్వకంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని దేశవ్యాప్తంగా జనవరి 26జిల్లా కేంద్రాల్లో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగే ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, భూక్యా లక్ష్మా, కామేపల్లి మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ, రైతు సంఘం సీనియర్ నాయకులు వడ్డే అజయ్‌బాబు, ఏన్కూరు మండల అధ్యక్ష కార్యదర్శులు తమ్మినేని వెంకటయ్య, గుండా సత్యనారాయణరెడ్డి, కారేపల్లి మండల అధ్యక్షులు ముళ్ళ ఏకాంబరం, అంబటి శ్రీనివాసరెడ్డి, బదావత్ శ్రీనివాస్, ఉప్పతల వెంకన్న, రాయల వెంకన్న, ఉప్పర సూర్యనారాయణ, గుండా వెంకటరెడ్డి, బండ్ల చిన్న జోగయ్య, వల్లభనేని మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఓటరు దినోత్సవం

*కురవి, జనవరి 25, ప్రభాతవార్త:*

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు తహశీల్ధారు ఇమ్మాన్యుయల్ బుధవారం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 60 సం॥లు నిండిన రంగయ్య అనే ఓటరుకు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిష్పక్షపాతంగా త్రికరణ శుద్ధితో ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కవితా పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గిరిజ, ఉపాధ్యాయులు స్వర్ణ, ఎండి వహిద, బిఎల్‌వో అరుణ, నర్సయ్య, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## జంతు సంక్షేమంపై విద్యార్థులకు పోటీలు



*దమ్మపేట, జనవరి 25 ప్రభాతవార్త:*

జంతు సంక్షేమ వారోత్సవాలలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలోని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు బుధవారం నిర్వహించారు. ప్రధానంగా జంతువుల పట్ల మనం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై పశుసంవర్ధక శాఖ వైద్యులు విద్యార్థులకు వివరించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, తహశీల్దార్ స్వామి, ఎంఇఓ కె లక్ష్మి, సర్పంచ్ ఉయ్యాల చిన్నవెంకటేశ్వరావు, హెచ్ఎం మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## తానా వేదికపై విశిష్ట అతిథిగా ప్రభాకరాచార్యులు

*అశ్వారావుపేట రూరల్, జనవరి 25 ప్రభాతవార్త:*



ఆజాదిక అమృతమహోత్సంలో భాగంగా ఉత్తర అమెరికా తెలుగు సంఘం(తానా) ఈనెల 29న అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సాహిత్య సౌరభాలు సమావేశంలో వ్యంజకాలు సాహిత్య ప్రక్రియపై విశిష్ట అతిథిగా ప్రసంగించేందుకు స్థానిక కవి, సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులకు అహ్వానం అందింది. వ్యంజకాలపై పరిశోధన చేసి సాహితీలోకంలో మంచి పేరు సంపాదించిన ప్రభాకరాచార్యులు వ్యంజకాల ప్రక్రియను గురించి ఈ వేదిక ద్వారా ప్రపంచానికి పరిచయం చేయనున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరిగే ఈ కార్యక్రమానికి తనుకు అవకాశం కల్పించడం పట్ల తానా అధ్యక్షుడు లావు అంజయ్య చౌదరికి, తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు తోటకూర ప్రసాద్, కన్వీనర్ చిగురుమళ్ళ శ్రీనివాస్‌లకు ప్రభాకరాచార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యాహ్నభోజన నాణ్యతను పరిశీలించిన ఎమ్మెల్యే

*అశ్వారావుపేట రూరల్, జనవరి 25 ప్రభాతవార్త:*



స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు బుధవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో నాయకులు జుజ్జరపు రాంబాబు మనవడి అన్నప్రాసన వేడుకకు మెచ్చా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అదే విధంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. పనులు వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూ చిం చా రు .



విద్యార్థులకు సిద్ధం చేస్తున్న మద్యాహ్న భోజనం యొక్క నాణ్యతను పరిశీలించి సూచనలు చేశారు. పట్టణానికి చెందిన వ్యాపారి కాకి నర్సింహా రావు మేనల్లుడు వందనపు మురళి సాయి'-రమ్య నైమిషల వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్ల ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, మోహన్‌రెడ్డి, సంపూర్ణ, ప్రకాషరావు, శ్రీను పాల్గొన్నారు.

# నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కారేపల్లి, (ప్రభాతవార్త),జనవరి 25**

ఓటర్లు తమ ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలని ఎంపిపి మాలోతు శకుంతల,ఎంపిడివో చంద్రశేఖర్, ఎంఆర్వో కె లక్ష్మీ, ఎంపివో రాజారాం, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఎం,సింహాచలంలు అన్నారు. కారేపల్లిలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా బుదవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ పాఠశాల, కస్తూరిబా గాంధీ విద్యాలయం, గురుకుల సంక్షేమ శాఖ విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువతే రేపటి భవిత అని తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుని దేశభవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు కొత్తగా ఓటు హక్కును నమోదు చేసుకున్న యువతీ యువకులు తమ ఓటు హక్కును నిజాయితీగా వినియోగించుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యువకులు మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్నారని తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకుని నీతి నిజాయతీలతో సమాజంలో పెరుగుతున్న అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా యువత పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేంద్రం నిధులు తక్షణమే విడుదల చేయాలి

**-నిధుల కేటాయింపులో వివక్షత**
**-మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్**

**కారేపల్లి, (ప్రభాతవార్త),జనవరి 25**

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలనే నానుడి ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్న క్రమంలో కేంద్ర ప్రభుత్వం నిధుల కేటాయింపులో వివక్షత వహిస్తుందని, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. పార్టీ కార్యాలయం వద్ద బుదవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రయోజనం కోసం ప్రతి పంచాయతీలో మౌలిక సదుపాయాలు సమకూరుస్తున్న క్రమంలో అరా ఒతరంగా కేంద్రం నిధుల విడుదలలో జాప్యం చేస్తుందని ఆరోపించారు. నేటికీ కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి విడుదల చేయాల్సి ఉన్నా కేంద్రం కక్ష కట్టి మొండి వైఖరితో పాలన సాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతి పంచాయతీకి నర్సరీ, పల్లె ప్రకృతివనం, వైకుంఠదామం, ట్రాక్టర్ వంటి ఎన్నో సదుపాయాలు ప్రబుత్వం సమకూర్చిందన్నారు. పంచాయతీలకు నిధులు విడుదల చేయడంలో జాప్యం చేస్తున్న క్రమంలో సర ్పంచ్‌లు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాల్సిన కేంద్రం రాష్ట ్రంపై కక్ష పూరిత ధోరణి అవలంబిస్తు న్నందని అన్నారు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో సింగరేణి మండలంలో లక్షలాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు పూర్తి చేయడం

# ఠాగూర్ విద్యాసంస్థలో జాతీయ ఓటర్ దినోత్సవం

**వైరా, జనవరి25,(ప్రభాతవార్త):**

స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలోని క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకొని వినియోగించుకోవాలని డబ్బులకు ప్రలోభాలకు గురికాకుండా ప్రతిఒక్కరూ నిక్షప్తపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారానే ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించుకోవచ్చని అన్నారు. 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటు చేసినప్పటి నుండి ఇప్పటివరకు 17 సార్లు లోక్‌సభ ఎన్నికలు, 399 సార్లు శాసనసభలకు ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించి ఎన్నికల సంఘం విజయం సాధించిందని, రాబోయే కాలంలో పౌరులను చైతన్యపరచడం ద్వారా నూటికి నూరు శాతం ఓటు నమోదు చేయించుకునేటట్లు ఎన్నికల సంఘం నిరంతరం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞను చేయించి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, అధ్యాపకులు మజీద్, వేణు తదితరులు పాల్గొన్నారు.




# వైరాలో విచిత్ర వేషధారణలతో భారీ ర్యాలీ

**వైరా, జనవరి25,(ప్రభాతవార్త):**

వైరాలో రిపబ్లిక్‌డే సందర్భంగా కేజీ సిరిపురం వైరా విజ్ఞాన్ స్కూల్ ఆధ్వర్యంలో జాతీయ నాయకులు విచిత్ర వేషధారణలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం రింగు రోడ్డు సెంటర్‌లో విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలో జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. ర్యాలీని వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.జయప్రకాష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల జీవిత చరిత్రను ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని కోరారు. వారి త్యాగాల గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు కళ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దిలీప్, హెచ్ఎం కళ్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి



**కారేపల్లి, (ప్రభాతవార్త),జనవరి 25**

18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ,మాణిక్యారం సర ్పంచ్ భూక్యా రంగారావు అన్నారు. సింగరేణి మండలం మాణిక్యారంలో జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది ఒక వజ్రాయుధమని, ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందని, ప్రతి ఓటుతోనే ప్రజల భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు పద్మా రామోజి, ఈర్యా, దారావత్ వికాస్, వార్డు సభ్యులు అజ్మీర శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# ఆలయ నిర్మాణపనులకు విరాళం

**కారేపల్లి, (ప్రభాతవార్త),జనవరి 25**



కారేపల్లిలో నిర్మాణంలో ఉన్న గంగమ్మ తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణం కోసం కారేపల్లికి చెందిన రైతు చెరుకుమల్లి రామారావు బుధవారం రూ 10116లను విరాళంగా నిర్వాహణ కమిటి సభ్యులు ఇమ ్మడి తిరుపతి రావుకు అందజేసారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళం అందజేయడం సంతోషంగా ఉందన్నారు. దాతలు తమకు తోచిన ఆర్ధి క సహాయాన్ని వస్తు ధన రూపంలో అందజేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# కమీషనర్ అనితను సన్మానించిన కౌన్సిలర్ పద్మజ



**వైరా, జనవరి25,(ప్రభాతవార్త):**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఉన్న పాత గ్రామపంచాయతీ భవనాన్ని రీమోడలింగ్ చేసి పరిపాలన సౌలభ్యం కోసం ఉపయోగించేందుకు వాడుకలోకి తీసుకొచ్చిన వైరా మున్సిపాల్ కమీషనర్ అనితను బుధవారం మూడో వార్డు కౌన్సిలర్ ఏదునూరి పద్మజ శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వార్డులో పాత గ్రామపంచాయతీ భవనాన్ని నూతన హంగులతో అన్ని వసతులతో తయారు చేయడం పట్ల కౌన్సిలర్ పద్మజ మున్సిపాల్ సిబ్బందికి అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 3 మండలాలకు 3 షాదీఖానాలు మంజూరు : సండ్ర

**సత్తుపల్లి, జనవరి 25, (ప్రభాతవార్త):** సత్తుపల్లి నియోజకవర్గంలోని మూడు మండల కేంద్రాలలోని ముస్లీం మైనార్టీ కులాలకు నూతనంగా 3 షాధీ ఖానాలను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు మండల కేంద్రాలలోని షాధీ ఖానాలు నిర్మించుకోవడానికి గాను రూ. 3 కోట్ల 50 లక్షల నిధులను బుధవారం ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పత్రికలకు విడుదల చేశారు. నియోజకవర్గంలోని ముస్లీం సోదరుల కోరిక మేరకు తమ చిరకాల వాంఛ అయిన మండల కేంద్రంలో ముస్లీం సోదరులకు షాధీఖానాలు ఏర్పాటు చేయాలనే తలంపు ఎట్టకేలకు ముఖ్య మంత్రి కేసీఆర్ నెరవేర్చారని, ఇందుకు సీఎం కేసీఆర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కృతజ్ఞతలు తెలిపారు . సత్తుపల్లి పట్టణంలో షాదీ ఖానా నిర్మాణానికి



రూ. 2 కోట్లు,వేంసూరులో షాధీ ఖానా నిర్మాణానికి రూ. 75 లక్షలు, కల్లూరు షాధీఖానా నిర్మాణానికి రూ. 75 లక్షల చొప్పున ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అతీయుతంగా అందరూ సోదర భావంతో ఉండాలనే ఉద్దేశంతో అన్ని కులాలను ఆధరిస్తున్న నేపధ్యంలో షాధీఖానా నిర్మానానికి సీఎం కేసీఆర్ పెద్ద మనసుతో నిధులు మంజూరు చేసినందుకు గాను నియోజకవర్గంలోని ముస్లీం మైనార్టీ కులాల తరపును ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

**అజ్మీర్ దర్గా ఉర్సులో సీఎంతో ఎమ్మెల్యే :**
ప్రతి ఏడాది రాష్ట్ర ప్రభుత్వం అజ్మీర దర్గా ఉర్సు సందర్భంగా ప్రభుత్వం తరపున సమర్పించే సేదర్ ను సీఎం కేసీఆర్ బుధవారం ప్రగతి భవన్‌లో ముస్లీం పెద్దల సమక్షంలో దైవ ప్రార్ధన జరిపి సేదర్‌ను అజ్మీర దర్గాలో సమర్పించాల్సిందిగావక్ బోర్డు అధికారులకు సీఎం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మరియు ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావుతో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని అజ్మీర దర్గాలో ఉత్సవాలు ఘనంగా జరగాలని ఈ సదర్భంగార అల్లాను ప్రార్ధించారు.

# సత్తుపల్లి వార్త

## షాదీఖానాకు నిధుల మంజూరు పట్ల హర్షం



**కల్లూరు, జనవరి 25, (ప్రభాతవార్త)**
కల్లూరులో షాదీఖానా నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రూ. 75 లక్షలు మంజూరు చేయటం పట్ల మండల ముస్లిం మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మసీద్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ముస్లిం మైనార్టీ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ముస్లిం మైనార్టీలకు షాదీఖానా లేక అవస్థలు పడుతున్న సమయంలో ఎమ్మెల్యే సండ్ర కృషితో రూ. 75 లక్షలు మంజూరు చేయడంలో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లిం కమిటీ అధ్యక్షులు సయ్యద్ అలీ, మస్‌జిద్ కమిటీ అధ్యక్షులు షేక్ ఇమామ్, మండల జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు ఎండి. ముజాహిద్, మాజీ సదర్ అనీఫ్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు కమ్లి, బీఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రౌఫ్, మైనార్టీ సీనియర్ నాయకులు ఇస్సాకు, హబీబ్, యాకుబ్, మైబు పాల్గొన్నారు.

# గాయపడిన కార్మికుడికి న్యాయం చేయాలి

**సత్తుపల్లి,జనవరి 25, (ప్రభాతవార్త):** సుశి కంపెనీలో విధులు నిర్వహిస్తూ ప్రమాద వశాత్తు గాయపడిన కార్మికుడుని ఆదుకోవాలని సత్తుపల్లి యువసేన సమితి ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానవతారాయ్‌కు బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్తుపల్లి యువసేన సమితి జొన్నలగడ్డ రాజు, సభ్యులు శివలు మాట్లాడుతూ మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన కోమటి వేణుగోపాల్ గత రెండు సంవత్సరాలుగా సుశి క్యాంప్‌లో పనిచేస్తున్నాడని ఇటీవల విధి నిర్వహణలో భాగంగా డ్యూటీకి వెళ్తున్న క్రమంలో పల్లెవాడ సమీపంలో ట్రాక్టర్ ఢీ కొట్టి కుడికాలు తొడ ఎముక విరగడంతో ఆపరేషన్ జరిగిందని, మంచానికే పరిమితమైన వేణుగోపాల్‌ను సుశి కంపెనీ ఆదుకోవాలని కోరారు. స్పందించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానవతారాయ్ క్యాంప్ మేనేజర్ కొమరయ్యతో ఫోన్ ద్వారా మాట్లాడి వేణుగోపాల్‌కు కంపెనీ చేయించిన ఇన్సూరెన్స్ డబ్బులను ఇప్పించాలని,



అలాగే జీత బత్యాలు ఇవ్వాలని, ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) ద్వారా కార్మికుల పక్షాన కార్మికుల పక్షాన పోరాడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గాయం వంశీ, కృష్ణ, ఫజల్ రహెమాన్‌బాబా, పసల ఏడుకొండలు, కొమ్మేపల్లి ఖలీల్, కొమ్మేపల్లి బాజి, మోరుబోయిన ప్రసాద్ యాదవ్, జవహర్‌నగర్ ఖలీల్, చీళ్ల నాగేశ్వరరావు, ముద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కల్లూరు, జనవరి 25, (ప్రభాతవార్త)**



వయోజనులైన ప్రతి ఒక్కరు బేధాభిప్రాయాలు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో సిహెచ్ సూర్యనారాయణ ఓటర్లను కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆర్డీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఓటర్లతో ప్రతిజ్ఞ కార్యక్రమం చేపించారు. ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిందని ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఒక ఆయుధం లాంటిదని దానిని నిజాయితీగా వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు. ఓటు వేయడం అందరి బాధ్యతని, ఓటు హక్కును వినియోగించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అంటూ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో డి. ఏ. ఓ. వివి శకుంతల, వెంకటేశ్వర్‌రావు, తహసిల్దార్ బాబ్జి ప్రసాద్, ఆర్ఐ అన్వర్, రెవెన్యూ సిబ్బంది, ఓటర్లు పాల్గొన్నారు.

# జేవీఆర్ కళాశాలలో ఓటర్ల దినోత్సవం

**సత్తుపల్లి, జనవరి 26, (ప్రభాతవార్త):** సత్తుపల్లి జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ పానెం రామచంద్రరావు ఆధ్వర్యంలో బుధవారం ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటును నమోదు చేసుకోవాలని, ప్రజా స్వామ్య ఉద్యమంలో వజ్రాయుధం వంటి ఓటు హక్కును పొందడం, వినియోగించుకోవడం పట్ల ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపల్ రామచంద్రరావు సూచించారు. ఓటు హక్కు వినియోగంలో కుల, మత, ధన తదితర ప్రలోభాలకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా నిజాయితీ పరులను ఎనుకునే విధంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ లక్షన్ డిప్యూటీ తహశీల్దార్ సురేష్,ఆర్ఐలు నరేష్, జానిమియా, కళాశాల కో ఆర్డినేటర్ డా. విజయ్ కుమార్, ఎలక్ట్రోలర్ క్లబ్ కన్వీనర్ రాజ్యలక్ష్మీ, ఆకాడమి కో ఆర్డినేటర్



రాంబాబు,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జి షేక్. పీర్‌సాహెబ్, అధ్యాపకులు వీరారెడ్డి, కృష్ణారావు, మాధవి, విజయలక్ష్మీ, రవి కుమార్, ప్రభావతి, రెవెన్యూ సిబ్బంది,పీఎల్ఓలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన గీత కార్మికులు

### తాటి చెట్లను నరికిన గుత్తేదారు

**సత్తుపల్లి, జనవరి 25, (ప్రభాతవార్త):** పూర్వం నుంచి కల్లు గీసుకొని బ్రతుకుతున్న మాకు జీవనాధారమైన తాటి చెట్లను రోడ్ల పేరుతో గుత్తేదారు నరికి వేయడాన్ని నిరశిస్తూ గీత కార్మికులు మరియుగౌడ సేన ఆధ్వర్యంలో రోడ్లు ఎక్కి ఆందోళన చేపట్టారు. సత్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామ సమీపంలో ఉన్నటువంటి తాటి చెట్లు దాదాపు 100 చెట్లకు పైగా గుత్తేదారు నరికి వేయడంతో నిత్యం మాకు ఉపయోగపడుతున్నటువంటి ఈ చెట్ల వల్ల జీవనోపాధి కోల్పోయామని స్థానిక సర్పంచ్ కె.జయేంద్ర ఆధ్వర్యంలో గీత కార్మికులు ఫుడ్ పార్కు ప్రధాన గేట్ వద్ద ఆందోళనకు దిగారు. గత 50 సంవత్సరాలుగా చెట్ల యొక్క కల్లు గీసుకొని అమ్ముకుంటూ తమ పిల్లలను చదివించుకుంటూ జీవనం గడుపుతున్నామని, ఇప్పుడు రోడ్ల పేర్లతో చెట్లను అకస్మాత్తుగా నరికితే వాటిపైనే ఆధారపడి జీవిస్తున్న మా బ్రతుకులు రోడ్ల పాలైయ్యాయని గీత కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కాలం సమీపిస్తున్న దృష్ట్యా పల్లెల్లోని శీతల పానీయమైన



కల్లుకు మంచి డిమాండ్ ఉంటుందని, కల్లు సేవించే ప్రేమికులు సైతం తాటి చెట్లు నరకడం వల్ల కల్లు సేవించే ప్రియులు సైతం ఈ దుశ్చర్య పట్ల తీవ్రంగా ఖండిస్తున్నారు. కాంట్రాక్టర్ దశ్చర్యకు ప్రభుత్వం వెంటనే స్పందించి గీత కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.గీత కార్మికులైన చిట్టిమాది బూశయ్య,మోదుగమూడి శ్రీను, బాలకృష్ణ, పర్సా రమేష్, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి ఆర్టిసి డిపో కళాబృందంచే అవగాహన



**పెనుబల్లి, జనవరి 25, (ప్రభాతవార్త)**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, విసి అండ్ ఎండి సజ్జనార్ , కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఆదేశాలతో ఖమ్మం రీజినల్ మేనేజర్ ప్రభులత ఆదేశంతో సత్తుపల్లి ఆర్టిసి డిపో కళాబృందంచే బుధవారం వీయం. బంజర్ బస్ స్టేషన్‌లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్టిసి గురించి, ఆర్టిసి బస్సుల గురించి, ఆర్టిసి కల్పిస్తున్న రకరకాల రాయితీలు, బస్‌పాస్‌ల గురించి, వివిధ ఇతర పథకాల గురించి ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళా బృందం టీమ్ లీర్ సాంబయ్యతో పాటు శంకర్, శ్రీనివాస్, రమేష్, ఎల్లస్వామి, వెంకటస్వామి, బి. కుమార్‌లతో పాటు సత్తుపల్లి డిపో స్టేషన్ మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కందాలకు పలువురు నివాళులు

**తల్లాడ, జనవరి 25, (ప్రభాతవార్త)**
ఇటీవల మృతిచెందిన తల్లాడ పట్టణ మాల మహానాడు అధ్యక్షులు కందాల ప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. బుధవారం దశదిన కర్మ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గిట్ల పరంజ్యోతిరావు, ప్రధాన కార్యదర్శి యం. కాంతయ్య, జిల్లా అధ్యక్షుడు దామవరపు నరసింహారావు, జూపూడి ప్రభాకరరావు, వేము పాలు, వియ్యాల పుల్లయ్య, అమర్లపూడి శివ్వరాజులు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# సమాజంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి




**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 25, ప్రభాతవార్త:**
ప్రజాస్వామ్యం గల భారతదేశంలో ప్రతి ఒక్కరు మంచి నాయకున్ని ఎన్నుకోవాలంటే ఓటు హక్కును వినియోగించుకోవాలని టిపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి మైసా శ్రీనివాస్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల నందు జాతీయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు బొల్లం శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. విద్యార్థులతో చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించడంతో పాటు భారత ప్రజాస్వామ్య ఎన్నికల విధానం ఓటుహక్కు దాని ప్రాధాన్యత 18 సం॥లు నిండినవారు ఓటుహక్కు కోసం ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తమరి ఓటుహక్కుతో సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లోను కాకూడదని కుటుంబ సభ్యులను సైతం చైతన్యపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒద్దుల జయమ్మ, నాగేష్, రోటరీ క్లబ్ కార్యదర్శి మైపాల్ రెడ్డి, నాళ్ల నర్సింహారావు, రమేష్, నాళ్ల వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు



## ఘనంగా భక్తరామదాసు కీర్తనల నగర సంకీర్తన



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**
భక్తరామదాసు జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం నేలకొండపల్లి నందు భక్తరామదాసు విద్వత్ కళాపీఠం ఆధ్వర్యంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు, భక్తరామదాసు భక్తులు, అభిమానులు, సంగీత కళాకారులు, విద్యార్థులు నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. భక్తరామదాసు చిత్రపటం చేత పట్టుకుని వారందరూ గ్రామ వీధులలో తిరుగుతూ రామదాసు కీర్తనలు ఆలపిస్తూ నగర సంకీర్తన చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి మెంబర్లు బొద్దు బొందయ్య, శీలం వెంకటలక్ష్మీ, భద్రాద్రి దేవస్థానం సూపరిండెంట్ సాయిబాబా, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, జిల్లా టూరిజం ఆఫీసర్ సుమన్‌చక్రవర్తి, నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సామిత్రిరమేష్, విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి, సభ్యులు పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, హరి శ్రీనివాసరావు, దేవులపల్లి సుధాకరరావు, నంపర్ల దేవివరప్రసాదు, మన్నె కోటేశ్వరరావు, ఒరుగంటి నారాయణరావు, కనపర్తి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు కొత్తా జనార్ధనరావు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, సామాల కోటేశ్వరరావు, కొండా కనకప్రసాదు, ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం ఆందోళన



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**
తమ భూములకు వెళ్ళేందుకు దారి ఇవ్వకుండా అడ్డుకుంటున్న వారి పై చర్యలు తీసుకుని, తమ భూములకు దారి సౌకర్యం కల్పించి న్యాయం చెయ్యాలని డిమాండ్ చేస్తూ తిరుమలాపురంతండాకు చెందిన లంబాడీ గిరిజనులు బుధవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. రెవెన్యూ మ్యాప్‌లో దారి ఉన్నా, దారి లేదని అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. అనంతరం మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వారు వినతిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురంతండాకు చెందిన భూక్యా వెంకటేశ్వర్లు, భూక్యా రవి, భాణోత్ రంజిత్‌కుమార్, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుంది



**మహబూబాబాద్ రూరల్, జనవరి 25, ప్రభాతవార్త:**
సమాజంలో ఓటు హక్కు కల్గి ఉన్న ప్రతిఒక్కరూ నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని మండల వైస్ ఎంపీపీ యల్ది మల్లయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని అమనగల్, బలరాం తండా, గ్రామాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి మొక్కలు నాటి అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సం॥లు నిండిన ప్రతి యువతీ యువకులు విధిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో పోటీ చేసే అభ్యర్థులలో ప్రజలకు సేవ చేసేవారిని గుర్తించి ఎన్నుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రమేష్, గ్రామస్తులు రాయల సుధీర్, పూజారి వెంకన్న, పంచాయితీ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు ఓ వజ్రాయుధం లాంటిది



**మరిపెడ, జనవరి 25, ప్రభాతవార్త:**
ఓటు అనేది మనిషికి ఒక వజ్రాయుధం లాంటిదని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఓటర్లను శాలువలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సం॥లు నిండిన ప్రతి పౌరుడు ఓటు కొరకు ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు ద్వారా తమకు నచ్చిన, ప్రజా సేవ చేసే నాయకున్ని ఎన్నుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, ఎంపీడీవో కేలోతు ధన్‌సింగ్, డిటి. నంద, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి



**నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త**
13వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బుధవారం ఓటరు నమోదు వినియోగంపై ఓటు హక్కుపై స్థానిక తహసీల్దార్ దూలం మంజుల అవగాహన కల్పించారు. అనంతరం ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పోలీస్‌సిబ్బంది, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఓటరు ఓటు ఓటు హక్కును



సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సంపత్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో నేషనల్ ఓటర్‌డే సందర్భంగా విద్యార్థులు ప్రధాన రహదారిగుండా ర్యాలీ నిర్వహించి మానవహారం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఓటర్స్‌ను సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఓటరు లిస్టులో తప్పులు ఉంటే సవరణ చేసుకోవాలన్నారు. వికలాంగులకు, వృద్ధులకు పోలింగ్ సమయంలో తగు సేవలు ఏర్పాటు చేయాలన్నారు. ఓటు హక్కు ఒక్క ఆయుదం లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఎంఎ అజీజ్, ఆర్ఐ ఆనంద్‌కుమార్, పిఇటి ఐలయ్య, హెచ్ఇవో సాంబయ్య, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ రాజు, వీఆర్ఏ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి ఫోటోలను మార్ఫింగ్ చేస్తున్న యువకుడి అరెస్ట్

**వరంగల్ క్రైం ప్రభాతవార్త జనవరి 25:**
వరంగల్ కమీషనరేట్ పరిధిలో యువతి ఫోటోలను మార్ఫింగ్ చేస్తున్న యువకుడిని గీసుగొండ ఇన్స్‌పెక్టర్ సట్ల రాజు ఆధ్వర్యంలో సైబర్ క్రైం పోలీసులు, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. వివరాలు వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి వెంకట లక్ష్మి వెల్లడిస్తూ వరంగల్ మండలం దూపకుంట గ్రామానికి చెందిన జన్ను విజయ్‌కుమార్ గత సంవత్సరంగా అదే గ్రామానికి చెందిన యువతితో ఫోన్ ద్వారా చాటింగ్ చేసేవాడు. ఈ క్రమంలో వారి మధ్యన ప్రేమ వ్యవహారం మొదలు అయ్యిందని బాధితురాలు అక్క దృష్టికి రావడంతో నిందుతుడిని మందలించారు. దీనితో కక్ష పెంచుకున్న నిందుతుడు అమ్మాయి ఫోటోలు అశ్లీల రీతిలో మార్ఫింగ్ చేసి హాదితురాలిని బ్లాక్ మెయిల్ చేస్తూ అమ్మాయి ఫోన్‌కే పంపాడు. ఆ తర్వాత సామాజిక మాధ్యమాల్లో ప్రచురితం చేస్తానని బెదిరింపులకు పాల్పడడంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీసులు కమీషనరేట్ క్రైం విభాగం సంయుక్తంగా నిందుతున్ని అరెస్ట్ చేసి జైలుకు పంపారు. మహిళలపై ఎలాంటి అసభ్య కరమైన పోస్టింగులు లేదా ఎలాంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పార్కులకు నిలయం ఖమ్మం

- ఒకప్పుడు మురికి కూపం..
  నేడు ఆహ్లాదాన్ని పంచే పార్కులు
- గోళ్ళపాడు ఛానల్‌పై
  10 పార్కులు
- రాజకీయాలకు
  అతీతంగా పార్కులకు
- తెలంగాణ వైతాళికుల పేర్లు
- మంత్రి నిర్ణయాన్ని హర్షిస్తూ
  కృతజ్ఞతలు చెప్పున్న ప్రజలు

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 24, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనుల్లో మరిన్ని పార్కులు కొలువయ్యాయి. రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విజన్‌తో గోళ్ళపాడు ఛానల్ ఆధునీకరణతో మురికి కూపంలా ఉన్న ఖమ్మం 3వ పట్టణంకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది. దీనితో ఇక్కడ ఉండేందుకు కూడా ఇష్టపడని ప్రజలు నేడు ఇక్కడ చిన్న స్థలం కొనేందుకు పోటీ పడుతున్నారు. ఒకప్పుడు ఇక్కడ నివాసం ఉండాలంటే ముక్కు మూసుకుని జీవించే దుస్థితి నుండి నేడు తమది త్రీ టౌన్ అని సగర్వంగా చెప్పుకునే స్థాయికి త్రీ టౌన్‌ను అభివృద్ధి చేశారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గోళ్ళపాడు ఛానల్‌ను ఆధునీకరించి చేతులు దులుపుకోకుండా వాటిని ప్రజలకు ఉపయోగపడాలనే ఉద్దేశ్యంతో దానిపై అనేక సదుపాయాలతో ప్రజలకు నిత్యం ఆనందాన్ని, ఆహ్లాదాన్ని పొందాలని ఆకాంక్షించారు. దాదాపు 11కిలో మీటర్ల నిడివి ఉన్న ఛానల్ కింద పెద్ద పెద్ద పైప్‌లైన్‌లు అమర్చి నగరంలోని వర్షపు నీరు, మురుగు నీరు అండర్ గ్రౌండ్ ద్వారా ప్రవహించి సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మున్నేరులో కలిసే విధంగా ప్రణాళికలు చేసి పూర్తి చేశారు. దీనితో పాటు ఆయా వర్షపు నీరుతో మున్నేరు ఒడ్డున సీవేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్‌టీపీ)ను నెలకొల్పి



అక్కడ నీరు శుద్ధి చేసి నగర ప్రజలు అందించే అద్భుత కార్యక్రమాన్ని చేపట్టారు. ఆధునీకరించిన గోళ్ళపాడు ఛానల్ అన్యాక్రాంతం కాకుండా, కబ్జాలకు, గురికాకుండా అక్కడ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఆయా పార్కులను ఏర్పాటు చేశారు. రూ. 100కోట్లతో ఖమ్మం త్రీ టౌన్‌లోని గోళ్ళపాడు ఛానల్‌ను ఆధునీకరించి దానిపై దాదాపు 11కిలోమీటర్ల మేర అండర్ డ్రయినేజీ, అండర్ సివేజ్ ట్రీట్‌మెంట్ వాటర్ కోసం పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. ఆయా ఛానల్‌పై దాదాపు 10పార్కులు నిర్మించడం జరిగిందని, దాదాపు 4పార్కులు పూర్తి కాగా ఇంకా 6పార్కులు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఆయా పార్కులలో బాస్కెట్ బాల్, షటిల్, మెగా చేసే బోర్డు, స్కేటింగ్ రింక్స్ గ్రీనేరీ, చిల్డ్రన్స్ పార్కు, ఆట వస్తువులు, పంచతత్వ పార్కు, ఫౌంటైన్స్, వాకింగ్ ట్రాక్స్, తాగునీరు, పబ్లిక్ టాయిలెట్స్, పార్కు ముఖ ద్వారంలో ఆర్చిలు, బల్లాలు, పట్టణ ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణం, ఓపెన్ జిమ్‌లు తదితర వసతులను కల్పించారు. ఆయా పార్కులకు తెలంగాణ వైతాళికులు ప్రొఫెసర్ జయశంకర్, కాళోజి నారాయణరావు, కొండా లక్ష్మణ్ బాపూజీ, మంచికంటి రామకృష్ణారావు, పద్మశ్రీ వనజీవి రామయ్య, రజబ్ అలీ తదితరుల పేర్లను పెట్టి రాజకీయాలకు అతీతంగా పేర్లను నామకరణం చేశారు. ఈ చర్యలతో త్రీ టౌన్ ప్రజలు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొనసాగుతున్న ఆయా పార్కు పనులను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, మున్సిపల్ కమిసనర్ ఆదర్శ సురభితో కలిపి పరిశీలించారు. వారి వెంట పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డీఈ ధరణి, తహాశీల్దార్ శైలజ, కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

*కొత్తగూడెం లీగల్, జనవరి 25 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం కోర్టుల ఆవరణలో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్ కోరారు. బుధవారం కోర్టు ఆవరణలో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ వినీత్‌తో పాటు పలు జిల్లా అధికార యంత్రాంగంతో ఆయన మాట్లాడుతూ... ఎక్కువ కేసుల పరిష్కారానికి పోలీసులు కృషి చేయాలని, జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీకాదలచిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మోటార్ వాహనాల ప్రమాద కేసులు, బ్యాంకు కేసులు తదితర వాటిని పరిష్కరించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు సెషన్స్ జడ్జి శ్యాంశ్రీ, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి



భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆడెపు నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, ఎస్పీ వినీత్, భద్రాచలం ఏఎస్పీ రోహిత్‌రాజు, కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు, పాల్వంచ డీఎస్పీ సత్యనారాయణ, మణుగూరు డీఎస్పీ సత్యనారాయణ, డీసీఆర్‌బీ డీఎస్పీ నందీరాం నాయక్, ఇల్లెందు డీఎస్పీ రమణమూర్తి, సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు, సబ్ ఇన్స్పెక్టర్‌లు, మానిటరింగ్ కమిటీ సభ్యులు మెండు రాజమల్లు, పోలీస్ అధికారులు, లైజన్ ఆఫీసర్ హరిగోపాల్, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# ఎలాంటి ప్రలోభాలకు లొంగకూడదు : కలెక్టర్

*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:*

ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయం నుంచి పోస్టాఫీస్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోస్టాఫీస్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేయించారు. మారుమూల గ్రామాల్లోని గిరిజనులను, యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఓటరుగా నమోదు చేశామని అన్నారు. పూసుగూడెం లాంటి మారుమూల ప్రాంతాల్లో సైతం



నిర్వహించిన ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఓటరుగా నమోదు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా, పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్, సహకార అధికారి వెంకటేశ్వర్లు, ఉద్యాన అధికారి మరియన్న, మైనింగ్ అధికారి జైసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ స్కీం రెన్యువల్‌పై ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులతో సమీక్ష

*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలో గ్రూప్ జనతా పర్సనల్ యాక్సిడెంట్ స్కీం ఈ ఏడాది ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ముగియనున్నందున రానున్న రెండు సంవత్సరాలకు సంబంధించి మార్చి 1వ తేదీ నుంచి 2025 ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఈ స్కీం రెన్యువల్ చేసేందుకు నాలుగు ప్రభుత్వ రంగ ఇన్సూరెన్స్ కంపెనీలతో అధికారులు సమీక్షించారు. ఆ కంపెనీల నుంచి కొటేషన్స్ ఆఫర్ చేసి జీఎం పర్సనల్ బసవయ్య సమక్షంలో సీల్డ్ కవర్స్‌ను ఓపెన్ చేశారు. అతి తక్కువ ప్రీమియం అనగా రూ.219 ప్రతీ సింగరేణి ఉద్యోగి నుంచి రికవరీ చేసేందుకు కొటేషన్ చేసిన నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ హైదరాబాద్ వారికి దక్కింది. ఈ స్కీం వల్ల దురదృష్టవశాత్తు ప్రమాదంలో మరణిస్తే లక్ష రూపాయలు ప్రమాదభీమా పొందవచ్చు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు వెంకట్రావ్, రాజిరెడ్డి, ఏఐటీయూసీ నుంచి సీతారామయ్య, కంపెనీల ప్రతినిధులు, సింగరేణి డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, ముకుంద సత్యనారాయణ, ప్రత్యూష, పాసికంటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ నర్సరీల్లో పది రోజుల్లో మొక్కలు పెంచేందుకు చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:*



మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో పది రోజుల్లో మొక్కలు పెంచడానికి చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై సమీక్షించారు. ఒరానున్న హరితహారంలో మొక్కలు నాటేందుకు ఇప్పటికే నుంచే మొక్కలను పెంచాలని, అధికారుల అలసత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నర్సరీల్లో పెంచిన మొక్కలనే హరితహారానికి వినియోగించాలని, బయటి నుంచి కొనుగోలు చేయడానికి అంగీకరించనని స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్లు కాపు సీతాలక్ష్మీ, డి.వెంకటేశ్వర్లు, పట్టణ ప్రగతి ప్రత్యేక అధికారులు అర్జున్, డాక్టర్ పురంధర్, ఆలీం, మున్సిపల్ కమిషనర్లు, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# బస్తి దవాఖానా ప్రారంబోత్సవం

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 25, ప్రభాతవార్త :*



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 60వ డివిజన్ నందు తెలంగాన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బస్తి దవాఖానా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలేరు శాసన సభ్యులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేషన్ కమీషనర్ ఆదర్శ సురభిలు పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధుల నుండి రూ. 45లోల వ్యయంతో సీసీ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా రామన్నపేట పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉప మేయర్ ఫాతిమా జోహర్ ముక్తార్, డీఎం అండ్ హెచ్‌వో డా॥ మాలతి, కార్పొరేటర్ బందే నిరంజన్, డిఈ స్వరూపరాణి, నవ్యజ్యోతి తదితరులు పాల్గొన్నారు.